News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :236 | ఖమ్మం | బుధవారం, సెప్టెంబర్ 30, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## అధికారంలో లేకున్నా
# తగ్గని జోరు

- బీఆర్ఎస్ పార్టీకి పెరిగిన విరాళాలు
- ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు పెరిగిన విరాళాలు
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.16.4 కోట్లుగా నమోదు
- గత ఏడాదితో పోలిస్తే పెరిగిన పార్టీ ఫండ్స్
- ఈసీకి సమర్పించిన నివేదికలో వెల్లడించిన బీఆర్ఎస్
- రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారిన పరిణామం




హైదరాబాద్

తెలంగాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అధికారంలో లేనప్పటికీ పార్టీకి విరాళాలు తగ్గకపోగా, గతేడాది కంటే పెరగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ బీఆర్ఎస్ పార్టీకి రూ.16.4 కోట్ల విరాళాలు - మిగతా 3లో



## మహిళలను ఇళ్లలో బంధించడం సమస్యకు పరిష్కారం కాదు

- జెన్‌జీ గళం విప్పాలి: రాహుల్
- మహిళలకు మరింత భద్రత కల్పించాలని నిరసనలు చేస్తున్న విద్యార్థులు
- వారికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- జెన్‌జీ యువతులు ఈ నిరసనల్లో పాల్గొనాలని పిలుపు

## ప్రధాన పార్టీలకు
# సెమీ ఫైనల్‌గా ఖైరతాబాద్

- సర్' తర్వాత జరిగే తొలి ఎన్నిక!
- ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు శాసనసభ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్
- ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఈ ఉప ఎన్నికను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనున్నాయి.
- గెలుపు కోసం వ్యూహాలు




హైదరాబాద్

వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఖైరతాబాద్ ఉప ఎన్నికను సెమీఫైనల్‌గా భావిస్తున్న ప్రధాన రాజకీయ పార్టీలు, తమ రాజకీయ చతురతను తేల్చుకోవడానికి సిద్ధం అవుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ గెలిచిన కాంగ్రెస్, ఖైరతాబాద్‌లోనూ విజయం సాధించి హైదరాబాద్ నగరంలో పట్టును నిరూపించుకోవాలన్న వ్యూహంతో ఉంది. గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్‌ను గెలుచుకున్న బీఆర్ఎస్ తిరిగి ఈ స్థానాన్ని దక్కించుకోవడం ద్వారా రాష్ట్ర రాజకీయాలకు బలంగా ఓ సంకేతాన్ని పంపాలని భావిస్తోంది. తెలంగాణలో అధికారం సాధించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్న బీజేపీ ఉప ఎన్నికలో గెలిచి కేడర్‌ను ఉత్సాహపరచాలని ప్రయత్నాలు చేస్తోంది. - మిగతా 3లో

## దేశవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు




- ఆరుగురు అరెస్ట్- కీలక పత్రాలు, ఫోన్లు స్వాధీనం
- ఆరుగురు అనుమానితులను అరెస్ట్ చేసినట్లు చెప్పిన జాతీయ దర్యాప్తు సంస్థ
- ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లతో సహా అనేక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి

## సిరిసిల్లలో రేవంత్ అసలు
# టార్గెట్ ఇదేనా?

- కేటీఆర్ కోటనే ఎందుకు ఎంచుకున్నారు?
- సిరిసిల్ల స్థానంలో సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు
- సుమారు రూ.1,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు రగుడు బైపాస్ వద్ద భారీ బహిరంగ సభను కాంగ్రెస్ ప్లాన్
- కేటీఆర్ గడపలోనే ఆయన వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా రాజకీయంగా మానసిక ఆధిపత్యం సాధించాలనేది కాంగ్రెస్ ప్రధాన వ్యూహం



హైదరాబాద్

తెలంగాణ రాజకీయం ప్రస్తుతం బీఆర్ఎస్ కీలక నాయకుల సొంత నియోజకవర్గాల చుట్టూ తిరుగుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరుసగా నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్ల స్థానంలో సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. సుమారు రూ.1,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు రగుడు బైపాస్ వద్ద భారీ బహిరంగ సభను కాంగ్రెస్ ప్లాన్ చేసింది. పదేళ్ల పాలనలో కేటీఆర్ సిరిసిల్లను ఆదర్శంగా తీర్చిదిద్దామని చెప్పుకుంటుంటే, నాలుగుసార్లు గెలిపించిన ప్రజలకు సరైన అభివృద్ధి చేయలేదు అని రేవంత్ ప్రభుత్వం కౌంటర్ ఇస్తోంది. - మిగతా 3లో

## వివక్ష, దాడులపై దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి

- భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళితులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయి
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది
- దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది
- బీజేపీ పాలనలో దళితులను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే భావన కలుగుతోంది



న్యూఢిల్లీ

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళితులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో దళిత-ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు సీతక్క, వివేక్ వెంకటస్వామి, - మిగతా 3లో



## 'తరంగ్ శక్తి' విన్యాసాల్లో అమెరికా ఏఫ్-35 యుద్ధ విమానాలు ఎంట్రీ

- హర్షం వ్యక్తం చేసిన యూఎస్ ఎంబసీ
- సెప్టెంబర్ 26-అక్టోబర్ 12 వరకు రాజస్థాన్‌లో 'తరంగ్ శక్తి' విన్యాసాలు
- ఈ సైనిక విన్యాసాల్లో యూఎస్‌కు చెందిన ఏఫ్-35 యుద్ధ విమానాలు అరంగేట్రం
- భారత్‌లోని అమెరికా ఎంబసీ పోస్ట్




## భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయి

- సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని వెల్లడి
- న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్




## మోదీ రాజీనామా చేయాలి

- సీఈసీని వెంటనే తొలగించాలి: కాంగ్రెస్ డిమాండ్
- ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు
- ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని సీడబ్ల్యూసీ డిమాండ్
- తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరిన కాంగ్రెస్
- దేశవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలు చేపడతామని ప్రకటన

# వివక్ష, దాడులపై దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి

-మొదటిపేజీ తరువాయి



ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి తదితరులు హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, దళిత-ఆదివాసీ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. అంటరానితనానికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ అధ్యక్షతన తీర్మానం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత దేశంలో దళితుల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం వచ్చిందని పేర్కొన్నారు. మనుధర్మ శాస్త్రం పేరుతో వెనుకబడిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని.. వారిపై దళితులపై అట్రాసిటీలు ఆగాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘటనపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. అంచెలంచెలుగా ఎదిగి సీఎల్పీ నేతగా పని చేశారని, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా, ప్రస్తుతం ఏఐసీసీ అధ్యక్షుడిగా ఖర్గే కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఖర్గే హాజరైన వేదికను అనంతరం శుద్ధి చేయడం అత్యంత దారుణమని భట్టి విమర్శించారు. బీజేపీ పాలనలో దళితులను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే భావన కలుగుతోందని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని, అప్పుడే ప్రతి ఒక్కరికీ రక్షణ, సమానత్వం దక్కుతుందని భట్టి విక్రమార్క అన్నారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బీజేపీ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. సమాజానికి వ్యతిరేకంగా మనువాద భావజాలాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో అంటరానితనాన్ని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే సమావేశం అనంతరం జరిగిన పరిణామాలను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోందన్నారు. తెలంగాణలో గతంలో కాంగ్రెస్ దళిత నేతలు కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లిన సందర్భంలో పసుపు నీళ్లు చల్లిన ఘటనను కూడా అద్దంకి దయాకర్ ప్రస్తావించారు. 'ఢిల్లీలో పెద్ద మోదీ.. గల్లీలో చిన్న మోదీ కేసీఆర్' సనాతన ధర్మం పేరుతో మనువాదాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఖర్గేపై దాడిని రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యాఖ్యానించారు. కాగా, దళితులు, ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కులు, సమానత్వం కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు.

# ప్రధాన పార్టీలకు సెమీ ఫైనల్‌గా 'ఖైరతాబాద్'

-మొదటిపేజీ తరువాయి




రాష్ట్రంలో ఎస్?ఐఆర్? ప్రక్రియ తర్వాత జరిగే మొదటి ఎన్నిక కావడంతో ఈ రకంగా కూడా దీనికి ఎక్కువగా ప్రాధాన్యం ఏర్పడింది. ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు గెజిట్ నోటిఫికేషన్ వెలువడినందున త్వరలోనే ఇక్కడ ఎన్నిక ఉండొచ్చని రాజకీయ పార్టీలు అంచనా వేసుకుంటున్నాయి.

**రెండో స్థానంలో దానం**

2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు 63,068 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డికి 34,666, కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డికి 33,549 ఓట్లు వచ్చాయి. 28,402 ఓట్ల ఆధిక్యంతో బీఆర్ఎస్ పార్టీ గెలిచింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం దానం అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి బరిలో దిగి ఓటమి చెందారు. బీజేపీ నుంచి కిషన్‌రెడ్డి ఎంపీగా గెలుపొందగా, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు అక్కడ మూడో స్థానం దక్కింది. కిషన్‌రెడ్డికి అత్యధికంగా 4,73,012 ఓట్లు రాగా, దానం నాగేందర్‌కు 4,23,068, పద్మారావుకు 1,29,586 ఓట్లు వచ్చాయి.

**లోక్‌సభ ఫలితంలో బీఆర్ఎస్**

ఇదే లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో మాత్రం బీఆర్?ఎస్? అభ్యర్థికి ఆధిక్యం రాగా, రెండో స్థానంలో కాంగ్రెస్, మూడో స్థానంలో బీజేపీలు నిలిచాయి. ఇక్కడ పద్మారావుకు 67,368 ఓట్లు, దానం నాగేందర్‌కు 45,358, కిషన్? రెడ్డికి 38,094 ఓట్లు వచ్చాయి. లోక్‌సభ ఫలితంలో బీఆర్?ఎస్ మూడో స్థానంలో నిలిచినా, ఖైరతాబాద్‌లో మాత్రం 22 వేల ఓట్ల ఆధిక్యం సాధించడం ఆ పార్టీకి అక్కడ ఉన్న పట్టుకు నిదర్శనంగా చూడవచ్చు. కానీ వచ్చేది ఉప ఎన్నిక కావడంతో అనేక అంశాలు ప్రభావం చూపుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**అభ్యర్థులెవరో, పార్టీలు ఎటు మొగ్గుచూపుతాయో?**

ఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ పోటీ చేయడం దాదాపు ఖరారనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన పీజేఆర్? కుమార్తె విజయారెడ్డి తదితరులు కూడా ప్రయత్నించే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. బీఆర్?ఎస్ అభ్యర్థి ఎవరన్నది ఇక్కడ ప్రస్తుతం కీలకమైన అంశం కానుంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు ప్రయత్నిస్తుండగా, పీజేఆర్? కుమారుడు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. బీజేపీ తరఫున మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మళ్లీ బరిలోకి దిగే అవకాశాలుండగా, ఇక్కడ కూడా ఇంద్రసేనారెడ్డి, జూటూరి కీర్తిరెడ్డి తదితరులు కూడా సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మూడు పార్టీలు ఈ స్థానాన్ని దక్కించుకోవడానికి హోరాహోరీగా తలపడనుండటం ఆసక్తిని రేపుతుంది.

**ఖైరతాబాద్ సీటు 2024 ఏప్రిల్ నుంచే ఖాళీ**

ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానం 2024 ఏప్రిల్ 23 నుంచే ఖాళీగా ఉన్నట్లు శాసనసభ సెక్రటరీ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. 2023 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి నుంచి బీఆర్?ఎస్? తరఫున గెలిచిన దానం నాగేందర్ అనర్హత 2024 ఏప్రిల్ 23 నుంచే అమల్లోకి వచ్చినట్లు తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు మేరకు ఈ నోటిఫికేషన్ జారీ చేసినట్లు శాసనసభ సెక్రటరీ తిరుపతి తెలిపారు.

## దూరం తక్కువ, భారం ఎక్కువ

# గ్రీన్ సెస్‌తో ఆర్టీసీకి దూరమవుతున్న ప్రయాణికులు!




గ్రేటర్ హైదరాబాద్‌లో సిటీ బస్సు ప్రయాణికులపై విధించిన ఎలక్ట్రిక్ బస్సుల గ్రీన్ సెస్ ఆర్టీసీ ఆదాయ లెక్కలను తారుమారు చేసింది. 2025 అక్టోబరు 6 నుంచి కనీస ఛార్జీ పెరగడంతో కొద్ది దూరం ప్రయాణికులు ఆర్టీసీ బస్సులకు దూరమవుతున్నట్లు అధికారులు గుర్తించారు. మొదటి మూడు స్టేజీలకు అదనంగా రూ.5, ఆ తర్వాత స్టేజీలకు అదనంగా రూ.10 గ్రీన్‌సెస్ కింద వసూలు చేస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఛార్జింగ్ స్టేషన్లు, విద్యుత్ కనెక్షన్లు, సోలార్ ప్యానెల్స్ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ఈ సెస్(పన్ను) విధిస్తున్నారు. కనీస ఛార్జీ పెరగడంతో ముఖ్యంగా 3 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించే వారికి బస్సు ఛార్జీ వాస్తవానికి కొంత భారంగా మారింది. ప్రతి రోజు సిటీ బస్సుల్లో 25 నుంచి 26 లక్షల మంది ప్రయాణం చేస్తుంటారు. కనీస ఛార్జీ అధికంగా ఉండటంతో ప్రయాణికులు ఆటోలు, బైక్ ట్యాక్సీలను ఆశ్రయిస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో తేలింది. ఫలితంగా సిటీ బస్సుల్లో స్వల్ప దూరం ప్రయాణించేవారి సంఖ్య గణనీయంగా తగ్గినట్లు సమీక్షలో తేలింది.

**మెట్రోలో కనీస ఛార్జీ రూ.11గా మాత్రమే**

కనీస ఛార్జీ ఏసీ బస్సుల్లో రూ.20, నాన్ ఏసీ బస్సుల్లో రూ.15గా వసూలు చేస్తున్నారు. అర కిలో మీటరు దూరం ప్రయాణానికైనా రూ.15, 20 చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో ఏసీతో ఆహ్లాదకర ప్రయాణం ఉండే మెట్రోలో కనీస ఛార్జీ రూ.11గా మాత్రమే ఉండటం గమనార్హం. ఈ క్రమంలో కనీస ఛార్జీని తగ్గించే అంశంపై సూత్రప్రాయంగా నిర్ణయించామని, ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని రవాణాశాఖ ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.

**సెస్ ద్వారా సమకూరే నిధులపై ప్రభావం**

తెలంగాణకు కొత్తగా వచ్చే 2,200 ఈవీ బస్సులకు డిపోలు, ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సుమారు రూ.390 కోట్ల ఖర్చు అవుతుంది. కనీస ఛార్జీ తగ్గిస్తే సెస్ ద్వారా సమకూరే నిధులపై ప్రభావం పడుతుందని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం కోరాలని అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది.

**నగరం మొత్తాన్ని కవర్ చేసేలా**

హైదరాబాద్ మొత్తాన్ని కవర్ చేసేలా ఆర్టీసీ సుదూర బస్సు సర్వీసులను కూడా నడుపుతోంది. ఇండస్ట్రియల్ ప్రాంతాలు, టూరిజం ప్రదేశాలు, శివారులోని నివాస ప్రాంతాలను అనుసంధానించడానికి 15 సర్వీసులను అధికారులు ప్రారంభించారు. దీంతో ప్రయాణికులు ఒకే బస్సులో సగటున 50 కిలోమీటర్ల దూరం ప్రయాణించే అవకాశం ఉంది. దీనివల్ల రెండు లేదా మూడు సార్లు బస్సులు మారాల్సిన అవసరం కూడా ఉండదు. హైదరాబాద్ శివారు ప్రాంతాల ప్రజలు ఇప్పుడు గోల్కొండ, చార్మినార్, బొటానికల్ గార్డెన్, శిల్పారామం, బిర్లా మందిర్, హుస్సేన్ సాగర్, దుర్గం చెరువు, చిలుకూరు బాలాజీ ఆలయం వంటి ప్రముఖ ప్రదేశాలను సులభంగా సందర్శించవచ్చు.

# నిజామాబాద్‌లో కొత్త వరికి అధిక ధర - హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు వేయడం ప్రారంభించిన రాష్ట్రంలోని మొదటి జిల్లా నిజామాబాద్. అందువల్ల ఇతర జిల్లాల కంటే ఇక్కడ కోతలు ఒక నెల ముందుగానే మొదలవుతాయి. వారం రోజుల క్రితమే నూర్పిడి పనుల సందడి మొదలైంది. మరోవైపు 'ఎల్?నినో' ప్రభావం వల్ల ఇతర జిల్లాల్లో వరి సాగు గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలో కోతకు వస్తున్న కొత్త వరికి బంగారంలా అధిక ధర లభిస్తోంది. నూర్పిడి కేంద్రాల వద్దే నేరుగా అధిక ధరలకు వరిని కొనుగోలు చేయడానికి ప్రైవేట్ వ్యాపారులు తీవ్రంగా పోటీపడుతున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 67.30 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఎల్?నినో కారణంగా ఈ సీజన్‌లో కేవలం 55.89 లక్షల ఎకరాల్లో మాత్రమే నాట్లు వేశారు. అంటే గత ఏడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణంలో 17% తగ్గుదల నమోదైంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ, మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఈ తగ్గుదల తీవ్రంగా ఉంది. ఈ సీజన్‌లో జూన్ నెలలో నేను పది ఎకరాల్లో వరి పంటను సాగు చేశాను. పంటలో కొంత భాగం కోత పూర్తయిన తర్వాత మిర్యాలగూడకు చెందిన ఒక వ్యాపారికి కల్లం దగ్గరే అమ్మేశాను. క్వింటాలుకు రూ.3,025 చొప్పున 50 బస్తాలు అమ్మాను - మదన్ భాస్కర్, ఎడపల్లి రైతు

**బరువు తగ్గుతుందనే ఆందోళన లేదు**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణంలో 98% మేర వరి సాగు జరిగింది. నిజామాబాద్?లో 4.30 లక్షల ఎకరాల్లో, కామారెడ్డి జిల్లాలో 3.20 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయి. నిజాం సాగర్ ప్రాజెక్ట్, స్థానిక చెరువులు వర్షపు నీటితో నిండటంతో, రైతులు తమ పంటలు ఎండిపోకుండా కాపాడుకోగలిగారు. ఫలితంగా ఉమ్మడి జిల్లాలో 15 లక్షల క్వింటాళ్ల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పుడు కోతలు మొదలవడంతో, ముడి వరికి క్వింటాలుకు రూ.3,000 వరకు ధర లభిస్తోంది. అలాగే ఆరబెట్టే సమయంలో బరువు తగ్గుతుందనే ఆందోళన రైతులకు లేకుండా పోయింది. ప్రస్తుతం కేఎన్?ఎం 1638 సన్న రకం వరి క్వింటాలుకు రూ.3,020 చొప్పున అమ్ముడవుతోంది. ఖరీఫ్‌లో నేను 7 ఎకరాల్లో వరిని సాగు చేశా. 37 క్వింటాళ్ల సన్న రకం వరి దిగుబడి వచ్చింది. ఈ ఏడాది ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. నెల్లూరుకు చెందిన ఒక వ్యాపారి క్వింటాలుకు రూ.3,020 చొప్పున ముడి వరిని కొనుగోలు చేశారు

**ప్రభుత్వం మద్దతు ధర కంటే ఎక్కువ**

'ఏ' గ్రేడ్ సన్నరకం వరికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2,461 మద్దతు ధరను నిర్ణయించింది. రూ.500 బోనస్‌ను కలుపుకుంటే, మొత్తం ధర రూ.2,961 అవుతుంది. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో సన్నరకం వరికి క్వింటాలుకు రూ.3,000 ధర లభిస్తోంది. బీపీటీ రకం వరి పంట మరో వారంలో కోతకు సిద్ధమవుతుందని అంచనా. క్వింటాలుకు రూ.3,500 వరకు ధర పలకవచ్చని వ్యాపారులు భావిస్తున్నారు. దీనివల్ల సన్న రకం వరికి క్వింటాలుకు సగటున రూ.3,000 నుంచి రూ.3,500 వరకు ధర లభిస్తుందని రైతులు ఆశిస్తున్నారు. వరి ధరలు పెరుగుతుండటంతో రాబోయే రోజుల్లో బియ్యం ధరలు కూడా మరింత పెరిగే అవకాశం ఉంది.

## సిరిసిల్లలో రేవంత్ అసలు టార్గెట్ ఇదేనా?

-మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ గడపలోనే ఆయన వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా రాజకీయంగా మానసిక ఆధిపత్యం సాధించాలనేది కాంగ్రెస్ ప్రధాన వ్యూహం. సెప్టెంబర్ 30న సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించబోయే సభ సాధారణ ప్రభుత్వ కార్యక్రమంగానో లేదా పార్టీ సభగానో కాకుండా అంతకు మించి ఉండబోతోందన్న సంకేతం కనిపిస్తోంది. ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఇదే చర్చ కూడా. ఎందుకంటే రేవంత్ ఎంచుకున్నది సాధారణ నియోజకవర్గం కాదు. అది కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల. అక్కడే భారీ బహిరంగ సభ.. దానికి ముందు నాలుగు కిలోమీటర్ల రోడ్‌షో.. రాష్ట్రంలోని కీలక మంత్రులు, కాంగ్రెస్ నేతల మోహరింపు.. నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల నుంచి జన సమీకరణ.. ఇవన్నీ చూస్తే రేవంత్ పర్యటనను కేవలం అభివృద్ధి కార్యక్రమాల పర్యటన కాదు.. మరోవైపు బీఆర్ఎస్ కంచుకోటలో కాంగ్రెస్ రాజకీయ శక్తిని ప్రదర్శించడ కూడా ఈ సభలోని రెండు ప్రధాన లక్ష్యాలు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం, వచ్చే ఏడాది నుంచి నీటి నిల్వరేవంత్‌కు సిరిసిల్లలో ఒక ప్రత్యేక రాజకీయ లెక్క ఉంది. కేటీఆర్‌కు ఇది కేవలం ఎమ్మెల్యే నియోజకవర్గం కాదు. 2009, 2014, 2018, 2023 ఎన్నికల వరకు సిరిసిల్లలో కేటీఆర్ వరుస విజయాలు సాధించారు. అంటే సిరిసిల్లలో కేటీఆర్ అజేయుడు కాదనే పొలిటికల్ నరేటివ్ సృష్టించడం రేవంత్ ముఖ్య వ్యూహం కావచ్చు. రాజకీయాల్లో ప్రత్యర్థి బలహీనంగా ఉన్న చోట బలం చూపించడం పెద్ద విషయం కాదు. ప్రత్యర్థి బలమైన చోటికి వెళ్లి బలం చూపించడమే పెద్ద మెసేజ్ ఇస్తుంది. రేవంత్ సిరిసిల్ల ద్వారా అదే సందేశాన్ని ఇవ్వాలని చూస్తున్నారా? అనేది ఇప్పుడు ఆసక్తికరమైన ప్రశ్న. సిరిసిల్ల సభను కేవలం రేవంత్ వర్సెస్ కేటీఆర్‌గా చూడటం ఈ వ్యూహాన్ని చిన్నదిగా చూసినట్టే. రేవంత్ లక్ష్యం బీఆర్ఎస్ రాజకీయ మానసిక ఆధిక్యాన్ని సవాలు చేయడం కావచ్చు. కేటీఆర్ సిరిసిల్లలో గెలవడం ఒక ఎన్నికల ఫలితం. కానీ "కేటీఆర్ అంటే సిరిసిల్ల.. సిరిసిల్ల అంటే కేటీఆర్" అనే రాజకీయ ఇమేజ్‌ను మార్చడం మాత్రం చాలా పెద్ద రాజకీయ విజయం అవుతుంది. అందుకే సభకు వచ్చే జనసందోహం, రోడ్‌షోలో కనిపించే స్పందన, స్థానిక నేతల పాల్గొనడం, కేటీఆర్‌పై రేవంత్ చేసే రాజకీయ దాడి కంటే కూడా సిరిసిల్ల ప్రజల్లో కాంగ్రెస్‌కు పొలిటికల్ స్పేస్ ఎంత? అన్నదే కాంగ్రెస్‌కు ముఖ్యమైన కొలమానం. ఇక్కడ మరో కీలక అంశం ఉంది. సిరిసిల్ల సభను కాంగ్రెస్ ఒక నియోజకవర్గ కార్యక్రమంగా కాకుండా రాష్ట్రస్థాయి పవర్ షోగా మలచడానికి ప్రయత్నిస్తోంది. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేకే మహేందర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నాలుగు కిలోమీటర్ల రోడ్‌షోతో పాటు భారీ జన సమీకరణకు కాంగ్రెస్ సన్నాహాలు చేస్తోంది. అంటే "కేటీఆర్‌ను ఓడించగలమా?"×× అన్నదానికంటే ముందుగా.."కేటీఆర్ కోటలో కాంగ్రెస్ ఎంత పెద్ద రాజకీయ శక్తిగా కనిపించగలదు? అన్న ప్రశ్నకు సమాధానం చూపించాల్సిన వేదికగా సిరిసిల్లను మలుస్తున్నట్టు కనిపిస్తోంది. ఈ వ్యూహం ఒక్కరోజులో పుట్టింది కాదు. సెప్టెంబర్ 5న నకిరేకల్ సభలోనే రేవంత్‌రెడ్డి సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్‌లను ప్రస్తావించారు. సిరిసిల్లలో కేటీఆర్‌ను, సిద్ధిపేటలో హరీశ్‌రావును, గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. సిరిసిల్లకు సెప్టెంబర్‌లో, సిద్ధిపేటకు అక్టోబర్‌లో వెళ్తానని చెప్పారు. అంటే సిరిసిల్ల ఒక టెస్ట్ కేసు. ఇక్కడ కాంగ్రెస్ నిర్వహించే సభకు వచ్చే స్పందన ఎలా ఉంటుంది? స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఎంతవరకు సమన్వయంతో పనిచేస్తుంది? కేటీఆర్‌కు వ్యతిరేకంగా ఉన్న స్థానిక అసంతృప్తిని కాంగ్రెస్ ఎంతవరకు రాజకీయంగా ఉపయోగించుకోగలదు? ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎంతవరకు కనెక్ట్ చేయగలదు? ఈ ప్రశ్నలకు సిరిసిల్లలో రేవంత్‌కు వచ్చే సమాధానం తర్వాతి అడుగులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రేవంత్ సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్ సభల ద్వారా మూడు రాజకీయ సందేశాలను పంపాలనుకుంటున్నారు. 1. బీఆర్ఎస్ కోటల్లోకీ కాంగ్రెస్ వస్తుంది, ఇది కేటీఆర్‌కు మాత్రమే కాదు.. బీఆర్ఎస్ కేడర్‌కు కూడా ఇచ్చే సందేశంగా చూడొచ్చు. 2. కాంగ్రెస్ కేవలం అధికారంలో ఉన్న పార్టీ కాదు.. ఎన్నికల మోడ్‌లో ఉన్న పార్టీ అని చెప్పడం అది పార్టీ కేడర్‌కు కూడా ఒక మెసేజ్ ఇస్తుంది. 3. బీఆర్ఎస్ పునరాగమనానికి అవకాశం లేదన్న నరేటివ్ సృష్టించడం. ఇక్కడే సిరిసిల్ల సభ మరింత ఆసక్తికరంగా మారింది. పైగా ఇప్పుడు ఏం చేస్తారన్నది ఆసక్తిగా మారింది. రేవంత్ "నేను నీ కోటలోకి వస్తున్నా" అనే రాజకీయ సందేశం ఇవ్వబోతుంటే.. కేటీఆర్ మాత్రం "వస్తున్నారు కదా.. మా ప్రశ్నలకు సమాధానం చెప్పండి" అంటూ చర్చను మరో ట్రాక్‌లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. సెప్టెంబర్ 27న కేటీఆర్ రేవంత్‌కు బహిరంగ లేఖ రాశారు. 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలపై ఆధారాలు ముందు పెట్టాలని కోరారు. అక్కడితో ఆగలేదు. సిరిసిల్ల నేతన్నలకు కోట్ల రూపయల బకాయిలు, యార్న్ సబ్సిడీ, నేతన్న బీమా, వీవింగ్ పార్క్, రైతు భరోసా, రుణమాఫీ తదితర అంశాలపై కూడా సీఎం సమాధానం చెప్పాలని కోరారు. అంటే ఇప్పుడు రేవంత్ ముందున్న రాజకీయ సవాలు కొంత మారింది. ఇక్కడే సెప్టెంబర్ 30 ప్రసంగం కీలకంగా మారనుంది. రేవంత్ కేవలం "కేటీఆర్ ఓడిపోతారు" అని మాట్లాడితే అది సాధారణ రాజకీయ విమర్శగా మిగిలిపోవచ్చు. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ప్రభుత్వంలో నిధులన్నీ గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలకే వెళ్లాయి.. అభివృద్ధి అంటే ఈ మూడు నియోజకవర్గాలేనా అన్న ప్రశ్న ఎదురైంది. అలాంటి పరిస్థితుల్లో రేవంత్ అక్కడికెళ్లి స్థానికులకు కొత్తగా ఏం హామీలివ్వగలరు. కానీ సిరిసిల్లకు సంబంధించిన స్పష్టమైన లెక్కలు చెబితే? ఎన్ని పనులు చేశాం? ఎన్ని నిధులు ఇచ్చాం?ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు చేశాం? నేతన్నలకు ప్రభుత్వం ఏం చేసింది? రాబోయే రోజుల్లో ఏం చేయబోతున్నాం? ఇలా సిరిసిల్లకే ప్రత్యేకమైన లెక్కలతో మాట్లాడితే సభకు వేరే రాజకీయ బలం వస్తుంది. అందుకే రేవంత్ ప్రసంగంలోని రాజకీయ పంచ్‌లపై మాత్రమే కాదు.. ఆయన చెప్పబోయే సిరిసిల్ల స్పెసిఫిక్ డేటాపైనా ఇప్పుడు అందరి దృష్టి ఉంది. ఇది బహుశా మొత్తం వ్యూహంలో అత్యంత ముఖ్యమైన అంశం. ఈ మూడు నియోజకవర్గాలు ఒకే రాజకీయ కుటుంబం, ఒకే పార్టీ అగ్రనాయకత్వంతో బలంగా అనుసంధానమై ఉన్నాయి. అందుకే రేవంత్ ఈ మూడు ప్రాంతాల్లో వరుసగా రాజకీయ కార్యక్రమాలు నిర్వహిస్తే అది కేవలం నియోజకవర్గాల పర్యటన కాదు. బీఆర్ఎస్ రాజకీయ కేంద్రాల చుట్టూ కాంగ్రెస్ తన రాజకీయ కథనాన్ని నిర్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాజకీయ చర్చలో ప్రధాన ప్రశ్న "కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది?" అని రేవంత్ సిరిసిల్ల-సిద్ధిపేట వ్యూహం ఆ చర్చను మరో ప్రశ్నవైపు తిప్పాలనుకుంటున్నారు. "2028లో బీఆర్ఎస్ తిరిగి వస్తుందా?" లేదా "కాంగ్రెస్ బీఆర్ఎస్ బలమైన కోటలను కూడా బద్దలు కొట్టగలదా?" ఇది కాంగ్రెస్‌కు అనుకూలమైన చర్చగా మారుతుందా, బీఆర్ఎస్‌కు రాజకీయంగా ఉపయోగపడుతుందా అన్నది భవిష్యత్ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం. రెండు పార్టీల మధ్య 2028 పోటీకి దేఖ్ లేంగే నినాదం మాత్రం మొదలైంది. ఈ ప్రశ్నకు సమాధానం ఈ వరుస సమావేశాలు చేప్తాయి.. వేలకోట్ల నిధులతో అభివృద్ధి చేసిన నియోజకవర్గాల్లో రేవంత్ స్థానికంగా ఎంత బల ప్రదర్శన చేయగలరు. వాటి ప్రభావంతో ఆయా నియోజకవర్గాల్లో బీఆరెస్ స్థైర్యాన్ని దెబ్బతీయగలరా. భారీ జనసమీకరణ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలకు నూతన ఉత్సాహాన్ని నింపగలరా అనేది ఈ సభల విజయాపజయాలు నిర్ణయించనుంది. మొత్తానికి దూకుడుకు మారు పేరైన రేవంత్ రాజకీయ వ్యూహాలు ఈ కొత్త దూకుడుతో ఏం చేస్తారో చూడాలి.

## అధికారంలో లేకున్నా తగ్గని జోరు..

-మొదటిపేజీ తరువాయి

అందినట్లు ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన తాజా నివేదికలో ఆ పార్టీ పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024-25) పార్టీకి రూ.15.1 కోట్ల విరాళాలు అందాయి. ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా పార్టీకి నిధుల ప్రవాహం పెరగడం గమనార్హం. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీలకే కార్పొరేట్ సంస్థలు, వ్యాపారవేత్తల నుంచి భారీగా విరాళాలు అందుతాయనేది రాజకీయాల్లో సహజంగా వినిపించే మాట. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు విరాళాలు పెరగడం ఈ వాదనకు భిన్నంగా ఉంది. ఇది పార్టీ ఆర్థికంగా ఇంకా బలంగానే ఉందని సూచిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో 2028లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్, తిరిగి గద్దెనెక్కాలని బీఆర్ఎస్, తొలిసారి పాగా వేయాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి కీలక తరుణంలో బీఆర్ఎస్‌కు నిధులు పెరగడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపే అంశంగా మారింది.

## బోనాల గ్రామపంచాయతీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ,



సెప్టెంబర్ 29 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండలం బోనాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ నిర్వహించారు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు పుల్లూరి రమేష్ ఉపాధ్యక్షులు కర్నె సంతోష్ కార్యదర్శి జుర్రు సంతోష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చాతిని నరసింహులు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు చాతిరి రామచంద్రం కాంగ్రెస్ నాయకులు ఎల్లమైన స్వామి మురారి అంజయ్య కాజీ పురం ఎల్లయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## నాడు అండర్ 15, అండర్ 18 ఖేలో ఇండియా (అస్మిత) రగ్బీ పోటీలు,కోచ్ గణేష్ వెల్లడి



సెప్టెంబర్ 29 (సీ కే న్యూస్ చేగుంట:చేగుంట మండల కేంద్రంలో బుధవారం నాడు 30-09-2026 చేగుంటలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్లో అండర్ 15,అండర్ 18 బాలికల (అస్మిత) ఖేలో ఇండియా రగ్బీ పోటీలు కలవు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణిలు ఎన్ఎస్ ఆర్ఎస్ ఫాంలో పూర్తి వివరాలు పొందుపరిచిన వారు అర్హులు. అండర్ 15 పోటీల్లో పాల్గొని బాలికలు 2011,2012 మరియు 2013 సంవత్సరంలో జన్మించిన వారై ఉండాలి. 2013 లో జన్మించిన వారు స్పెషల్ పర్మిషన్ కింద డాక్టర్ వద్ద ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకొని రావాలనీ, అలాగే అండర్ 18 బాలికలు 2008,2009 జన్మించిన వారే ఉండాలనీ, 2010లో జన్మించిన వారు డాక్టర్ దగ్గర ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకొని రావలెననీ ఈ పోటీల్లో పాల్గొని క్రీడాకారిణులు ఎలిజిబుల్ ఫామ్ నింపుకొని తీసుకొని రావాలని, ఈ పోటీలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం గణేశ్ కుమార్ తెలిపారు.

## ప్రజా.పాలన.లోసుభిక్షంగా తెలంగాణ



సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. అభివృద్ధే ధ్యేయంగా.. ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం ఇది. రాష్ట్రంలోని ప్రతి రంగంలో అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, పేదలు, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమానికి భరోసా కల్పిస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్న ప్రభుత్వం ఇది.ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు పరిష్కారం చూపుతూ.. సంక్షేమం, అభివృద్ధి, ప్రజా సేవలను సమన్వయం చేస్తూ తెలంగాణను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ప్రజా పాలనకు ఇదే నిదర్శనం.

"ప్రజల కోసం పనిచేసే పాలన.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే పాలన.. అదే ప్రజా పాలన." జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు. డా. నరేష్ యాదవ్

## రూ. 10 లక్షలతో వివో భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- త్వరలో 7 కోట్లతో ఇచ్చొడలో విద్యాభివృద్ధి పనులు ప్రారంభిస్తా



సికె.న్యూస్. ఇచ్చోడ:ఇచ్చొడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న వివో భవనానికి భూమిపూజ కార్యక్రమానికి మంగళవారం ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమిపూజ చేశారు. ముందుగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న కాంపౌండ్ వాల్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... త్వరలో ఇచ్చొడ మండల కేంద్రంలో రూ. 7 కోట్లతో విద్యాభివృద్ధికి కృషి చేస్తూ పనులు ప్రారంభించబోతున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి పేరుతో వీడీసీలు అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

- బరంపూర్ గ్రామంలో అక్రమ బెల్ట్ షాపు నిర్వహణపై కేసు నమోదు.
- రూ.12 లక్షలు డిమాండ్, ఆరుగురు వీడీసీ సభ్యులపై కేసు.
- అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అదుపులోకి తీసుకుని, రూ.3.29 లక్షల విలువైన మద్యం స్వాధీనం.
- గతంలో సైతం అక్రమ వసూళ్లకు పాల్పడిన వీడీసీలపై కేసులు నమోదు, అరెస్టు
- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :బెల్ట్ షాపులు, ఇసుక అక్రమ రవాణా, కల్లు దుకాణాలు తదితర అక్రమ కార్యకలాపాలను గ్రామ అభివృద్ధి పేరుతో గ్రామాల్లో ఎవరైనా అక్రమ వసూళ్లకు, వీడీసీలు వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. గ్రామ అభివృద్ధి పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం, ప్రజల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.

తలమడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని బరంపూర్ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ డి. రాధిక తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్లీ-కే గ్రామానికి చెందిన నిందితుడు చిత్తల వెంకట్ రెడ్డి (48) ని అదుపులోకి తీసుకున్నారు.

వీడీసీ సభ్యులుగా పేర్కొన్న వారు:

1. కస్తాల ప్రతాప్
2. మెర్గు రంజిత్ రెడ్డి
3. పట్ల నర్సయ్య
4. మేకల బాపురావు
5. గణేష్ గౌడ్
6. మాధురి మల్లేష్

అందరూ బరంపూర్ గ్రామం.

నిందితుడి వద్ద నుంచి వివిధ బ్రాండ్లకు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 454 లీటర్ల 910 ఎంఎల్ మద్యం, సుమారు రూ. 3,29,190 విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా నిందితుడి తెలియజేసిన వివరాల ప్రకారం బరంపూర్ గ్రామానికి చెందిన కొందరు వీడీసీ సభ్యులు బెల్ట్ షాపు నిర్వహించాలంటే రూ. 12 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు, అందులో భాగంగా రూ. 10,000 అడ్వాన్స్‌గా చెల్లించినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆరోపణలపై సంబంధిత ఆరుగురు వీడీసీ సభ్యులపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.గ్రామాల్లో వీడీసీల పేరుతో ఎవరైనా బెల్ట్ షాపులు, ఇసుక అక్రమ రవాణా, కల్లు దుకాణాలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు సంబంధించి వసూళ్లకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై తాలమడుగు పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 34(ఏ) తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్, సెక్షన్ 308(2) తీ/ష 3(5) దీమీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.అక్రమ మద్యం విక్రయాలు, అక్రమ వసూళ్లు, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు



రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:ఆదిలాబాద్ జిల్లాలో పత్తి కొనుగోళ్లను పారదర్శకంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోళ్ల ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, సీసీఐ ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతు సంఘాల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ రెండో వారంలో సీసీఐ, ప్రైవేట్ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిన్నింగ్ మిల్లుల వివరాలను యాప్‌లో నమోదు చేసి, రైతులను సంబంధిత మిల్లులకు ట్యాగింగ్ చేసే ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, నీడ, తూకం తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో మాయిశ్చర్ మీటర్లను సక్రమంగా వినియోగించేలా వీఓలు, గ్రేడర్లు, సీసీఐ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. రైతులు, వీఓలు, గ్రేడర్లతో స్థానిక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసి తేమ శాతం కొలతల్లో పారదర్శకత పాటించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి వ్యవసాయ, మార్కెటింగ్, సీసీఐ అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పత్తి రవాణాకు సంబంధించి ఆర్అండ్‌బీ, జాతీయ రహదారులు, గ్రామపంచాయతీ రహదారుల పరిస్థితిని సమీక్షించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్ యార్డుల్లో తూకం, షెడ్లు, నీరు తదితర సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, జిన్నింగ్ మిల్లుల్లో కంప్యూటర్ ఆపరేటర్లు పనిచేసే ప్రాంతాలు, ప్రవేశ ద్వారాల వద్ద సీసీ కెమెరాలు 100 శాతం పనిచేసేలా చూసి రికార్డులను భద్రపరచాలని సూచించారు. పత్తి మిల్లుల్లో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చిన్న ట్రేడర్లు, మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా రైతుల నుంచే కొనుగోళ్లు జరిగేలా చూడాలని సూచించారు. గతేడాది కంప్యూటర్ ఎంట్రీల సమయంలో చోటుచేసుకున్న పొరపాట్లు పునరావృతం కాకుండా సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. పత్తి కొనుగోళ్ల సీజన్‌లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, మార్కెట్‌కు వచ్చే రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. మార్కెట్ పరిసరాల్లో మున్సిపాలిటీ, జిన్నింగ్ అసోసియేషన్, సీఎస్ఆర్ నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సీజన్ పూర్తయ్యే వరకు రాత్రివేళ పోలీసు పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. జిన్నింగ్ మిల్లుల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు, ఎన్ఓసీలు, అగ్నిమాపక పరికరాల పనితీరును తనిఖీ చేయాలని కోరారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, మార్కెట్ యార్డుకు వచ్చే మహిళా రైతులకు ప్రత్యేక టాయిలెట్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. మార్కెట్ సమీపంలోని ప్రాంతాల దృష్ట్యా రైతులు, మహిళలకు భద్రత కల్పించేలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల కారణంగా పత్తి తడిసి రైతులు నష్టపోకుండా మార్కెట్‌కు తీసుకొచ్చిన పత్తిని సకాలంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పలువురు రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలోని మార్కెట్ యార్డుల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని కోరారు.

అనంతరం.. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా కలెక్టర్, ఎస్పీ ని పలువురు రైతు సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఉట్నూర్ సబ్ కలెక్టర్ కొయ్యాడ ప్రణయ్ కుమార్, మార్కెటింగ్ ఏడీ గజానంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, సి సి ఐ బ్రాంచ్ మేనేజర్ పునీత, డీఎస్పీ జీవన్‌రెడ్డి, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, కమిషన్ ఏజెంట్లు, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యం 2047

- ప్రధాని మోదీ జన్మదిన వేడుకల ప్రత్యేక కార్యక్రమం
- వివేకానంద హైస్కూల్‌లో ఘనంగా నిర్వహణ..
- ముఖ్య అతిథిగా జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి

సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17వ తేదీ నుంచి, అక్టోబర్ 17వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో వివేకానంద హైస్కూల్‌లో 'వికసిత్ భారత్ అభియాన్-- 2047' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో వికసిత్ భారత్ -- 2047 కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందని వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సాంకేతిక రంగం, ఉపాధి తదితర రంగాల్లో దేశం మరింత పురోగతి సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశ భవిష్యత్ పౌరులని, విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. యువతలో నూతన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందితే దేశ అభివృద్ధి మరింత వేగవంతము అవుతుందని పేర్కొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజా అవగాహన కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వికసిత్ భారత్ సంకల్పంలో విద్యార్థులు, యువత, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ.. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే సమగ్ర భారత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే సంకల్పంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, మండల జనరల్ సెక్రటరీ సంపత్ కుమార్, డి వెంకటయ్య, కోళ్ల ఆంజనేయులు నాయకులు, కార్యకర్తలు, వివేకానంద హైస్కూల్ ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం




**పోలీసుల చర్యలకు కాంగ్రెస్ నాయకుల ప్రశంసలు**

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. , సెప్టెంబర్ 29 (న్యూస్):చింతకాని మండలంలోని 26 గ్రామాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరగడంపై కాంగ్రెస్ నాయకులు పోలీస్ శాఖను అభినందించారు. నిమజ్జన వేడుకల్లో శాంతిభద్రతలకు ప్రాధాన్యతనిస్తూ ముందస్తు చర్యలు చేపట్టిన చింతకాని ఎస్ఐ జి. నరేశ్‌ను మండల కాంగ్రెస్ నాయకులు, ఘనంగా సత్కరించారు.
డీజేల వినియోగంపై నిబంధనలకు అనుగుణంగా నియంత్రణ చర్యలు చేపట్టడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు నిర్వహించగలిగామని నాయకులు తెలిపారు.
ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. డీజేల వినియోగాన్ని నియంత్రిస్తూ ప్రజలకు, వృద్ధులకు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం మంచి నిర్ణయమన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహించిన ఎస్ఐ నరేశ్‌తో పాటు పోలీస్ సిబ్బందిని, సహకరించిన వినాయక ఉత్సవ కమిటీలనూ అభినందించారు.
ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యదవ్ మాట్లాడుతూ చింతకాని మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ నిమజ్జన వేడుకలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా జరగడం సంతోషకరమన్నారు. పోలీసుల సూచనలను ప్రజలు, ఉత్సవ కమిటీలు పాటించి సహకరించడం వల్లే నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగాయని తెలిపారు.
అనంతరం ఎస్ఐ నరేశ్‌కు పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు, ఖమ్మం మర్కెట్ కమిటి మజి ఉపాధ్యక్షులు మడుపల్లి బాస్కర్ ,మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, రాఖ కాసిం, చిన్నకేశవస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు తిరుపతి యాదయ్య, వీణ మజీద్, అలస్యం బసవయ్య, పంది మురళి, మాజీ ఎంపీటీసీ బొర్ర ప్రసాద్ ,నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, నాగులవంచ దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగపతిరావు, శిరసాని రమణప్రసాద్,గాంధీనగర్ ఉప సర్పంచ్ వంగూరి రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ, నాయకులు పరసగాని సతీష్, దేశబోయిన వెంకటేశ్వర్లు,తల్లూరి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## పబ్బు రాజు గౌడ్ ని పరామర్శించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) సెప్టెంబర్ 29:మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ తల్లి 2 రోజుల క్రితం మరణించగా విషయం తెలుసుకొని వారి స్వగృహం మల్కాపురం విచ్చేసి పబ్బు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,మాజీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మా గౌడ్, ఆంధోల్ మైసమ్మ దేవాలయం చైర్మన్ కంచర్ల అశ్విని రెడ్డి,కౌన్సిలర్ బద్రి గాలయ్య,మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, వార్డు సభ్యులు పక్కిరు వంశీధర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి,దొనకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం ఘనంగా.





సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 29. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సర్వసభ్య సమావేశం ఎస్వీఎస్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.
స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగయ్య సమక్షంలో ఈ సమావేశం జరిగింది.
పీఏసీఎస్ చైర్మన్ ఫకీరు కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డమీద వీరస్వామి , డైరెక్టర్లు గుండాల సత్యనారాయణ గౌడ్, నాగిరెడ్డిపల్లి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.
మొత్తం 13 మంది డైరెక్టర్లు హాజరై వార్షిక నివేదిక, భవిష్యత్ ప్రణాళిక తదితర అంశాలపై చర్చించారు.మండల పరిధిలోని 25 గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నూతన చైర్మన్ ఫకీరు కొండల్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.
అనంతరం నూతన పాలకవర్గాన్ని సన్మానించి అభినందనలు ఎమ్మెల్యే తెలిపారు.
పాలకవర్గ సభ్యులు తమ పదవులకు న్యాయం చేస్తూ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.నూతన చైర్మన్ ఫకీరు కొండల్ రెడ్డి మాట్లాడుతూ డైరెక్టర్లను సమన్వయం చేసుకుంటూ మండలంలోని 25 గ్రామాల రైతులకు అందుబాటులో ఉంటానని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం పాలకవర్గం సమష్టిగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## చదువే ఉన్నత ప్రయాణానికి తొలి మెట్టు..!!



సికె.న్యూస్. నేరడిగొండ ఈ ఇూ× యుగంలో కష్టపడి కాదు.. ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి: బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
గత సంవత్సరం మాటిచ్చారు ఈ రోజు తాను నిర్మించిన స్టేజ్ ను తాను ప్రారంభించి మాట నిలుపుకున్న గౌరవ మీూా అనిల్ జాదవ్ నేరడిగొండ: ఉన్నతమైన భవిష్యత్ ప్రయాణానికి చదువే తొలి మెట్టు అని, విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంగా స్వీకరించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ అన్నారు.!!
మంగళవారం నేరడిగొండ మండలంలోని బుగ్గరాం ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాలలో నిర్వహించిన వెల్‌కమ్ పార్టీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఇూ×) వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులు సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.“ఈ ఇూ× జమానాలో కష్టపడి చదవడం మాత్రమే కాదు.. ఇష్టపడి చదవాలి. చదువుపై ఆసక్తి, లక్ష్యంపై పట్టుదల ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు” అని ఎమ్మెల్యే అన్నారు.విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థినులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చేలా మంచి విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల విద్యార్థినులతో ఎమ్మెల్యే ముచ్చటించి, వారి విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి : కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్రాంరెడ్డి



సెప్టెంబర్ 29 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అందించే నిస్వార్థ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని మక్కరాజ్‌పేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండల పరిధిలోని మక్కరాజ్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సాంఘిక శాస్త్రం క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్జాపల్లి జడ్పీహెచ్ఎస్‌లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న నూలి వెంకటరమణారావును సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగానికి మాత్రమేనని, శేష జీవితాన్ని సమాజ హితం, దేశ ప్రగతి కోసం వినియోగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెంటాగౌడ్, మంగరాణి, నరసింహారావు, ఆంజనేయులు, పవన్, యాదగిరి, సునీత హెలెన్, రమ్యశ్రీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు వెంటనే విడుదల చేయాలి



సికె.న్యూస్. బజారత్నూర్
అదిలాబాద్‌లో ఈడీ కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ నాయకులు
అదిలాబాద్: ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేసి ఎస్సీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి పూర్తిస్థాయిలో వినియోగించాలని డిమాండ్ చేస్తూ అదిలాబాద్‌లో బీజేపీ నాయకులు ఈడీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగే బ్రహ్మనంద్, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి వాఘ్మారే శైలేందర్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు బేరా దేవన్న పాటు జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పతంగే బ్రహ్మనంద్ మాట్లాడుతూ, ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అవసరాలకు మళ్లించకుండా, ఎస్సీల సంక్షేమానికే పూర్తిస్థాయిలో వినియోగించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ విద్యార్థుల విద్య, ఉపాధి, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎస్సీ వర్గాల హక్కులను కాపాడేందుకు బీజేపీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని బ్రహ్మనంద్ స్పష్టం చేశారు. ఎస్సీలకు కేటాయించిన నిధులు ఎస్సీల కోసమే ఖర్చు చేయాలి.. నిధుల విడుదలలో జాప్యం చేస్తే బీజేపీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుంది అని ఆయన హెచ్చరించారు.వాఘ్మారే శైలేందర్ మాట్లాడుతూ ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేసి, ఎస్సీ వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, ఎస్సీ మోర్చా నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల విడుదల కోసం నినాదాలు చేశారు.

## హిందూ దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడం సరైన పద్ధతి కాదు

- **హరిహరులను విభజించే హక్కు నీకు ఎక్కడిది?**
- **హిందూ సమాజానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి**
- **తీవ్రంగా మండిపడ్డ కొత్తూరు మండల బిజెపిఅధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి**




షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 29: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో భారతీయ జనతా పార్టీ కొత్తూరు మండల అధ్యక్షుడు అత్తాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజం అత్యంత పవిత్రంగా ఆరాధించే శ్రీరాముడు, పరమశివుడిని రాజకీయ ప్రయోజనాల కోసం పేదలు ధనికులు, ఉత్తరాది దక్షిణాది అంటూ విభజించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా బాధాకరమని బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి మండిపడ్డారు. హరిహరులు ఒక్కటే.. భక్తికి ప్రాంతం, కులం, ఆర్థిక స్థాయి అనే భేదాలు లేవని ఆయన అన్నారు. తెలంగాణలోనే వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం దక్షిణ కాశీగా, భద్రాచలం దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందాయని గుర్తుచేశారు.
రాజకీయాల్లోకి దేవుళ్లను లాగి, భక్తుల విశ్వాసాలను విభజించే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. హిందూ సమాజం ఆరాధించే దేవతలను రాజకీయాలకు ఉపయోగించుకునే బదులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. శ్రీరాముడు, పరమశివుడు కోట్లాది హిందువుల ఆరాధ్య దైవాలని, వారి మధ్య విభజన సృష్టించే వ్యాఖ్యలు చేయడం హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. తన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాల కోసం హరిహరులను కూడా విడదీయాలనుకోవడం ఏ సంస్కృతి హరిహరులను విభజించే హక్కు మీకు ఎవరిచ్చారు అని ఆయన ప్రశ్నించారు.

# ఇద్దరు మున్సిపల్ ఉద్యోగుల సస్పెన్షన్.



గద్వాల మున్సిపాలిటీలో మున్సిపల్ షాపుల అద్దెలకు సంబంధించి వసూలు చేసిన రూ. 11.28 లక్షలు సంబంధిత అధికారులు మున్సిపల్ ఖాతాలో జమ చేయకపోవడాన్ని తీవ్ర తప్పిదంగా పరిగణిస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం తగు చర్యలు చేపట్టారు.
ఈ వ్యవహారంలో సీనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజవర్ధన్, జూనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జ్ షరాఫ్ రాజవర్ధన్ నాయుడులను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) నర్సింగరావును విచారణ అధికారిగా నియమించారు. సంబంధిత రశీదు పుస్తకాలు, రికార్డులు, రిమిటెన్స్ వివరాలను పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజాల అభిప్రాయాన్ని తారుమారు చేసే పాలన బీజేపీ పాలన, జూకంటిరాజాగౌడ్.కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి మెదక్




సెప్టెంబర్ 29 సీ కే న్యూస్ చేగుంట:బీజేపి పార్టీ 13 సం,అవుతుంది అధికారంలోకి వచ్చి ప్రజల మద్దతుతో కాదు..ఓట్లు దొంగలించి మాత్రమే అని జూకంటి రాజాగౌడ్ అన్నారు.సార్ లో జరిగిన అవకతవకలతో అది బయటపడింది.తెలిపారు,
మొదటి సారి మనం గమనించలేదు కానీ.. స్వతంత్ర్య ప్రతిపత్తి కల్గిన సంస్థ కేంద్ర ఎలక్షన్ కమీషన్ ని బీజేపి పార్టీకి అనుకూలంగా వాడుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి, 2సార్లు అధికారంలోకి వచ్చారన్నది ఈరోజు ఘ్యానేష్ కుమార్ చర్యల ద్వార్ష దేశప్రజలందరికి స్పష్టంగా తెలిసివచ్చింది అని రాజాగౌడ్ తెలిపారు
సర్ ప్రక్రియలో కుట్ర ఉందని మొదటి నుండి లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు, రాహుల్ గాంధీ రాహుల్ గాంధీ దేశ ప్రజలకు చెప్తూ ప్రయత్నించిన నిజం, బీజేపి పార్టీ దుర్మార్గపు ఆలోచన ఇప్పుడు బయటపడింది.
ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కక్ష్యపూరితంగా ఓట్ల తొలగింపుకు వ్యవహరించారు. దానికి ఉదహరణ ప్రతిపక్షాలు బలంగా ఉన్న ప్రాంతాలలో డిజిటల్ ఫారమ్‌లు, నకిలీ లాగిన్‌ల ద్వారా లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించారు. ఈ భారీ “ఓటు చోరీ” కుట్ర వెనుక ఉన్నవారిని కాపాడుతూ, అధికార బీజేపీ ప్రయోజనాల కోసం ఘ్యానేష్ కుమార్ పనిచేస్తున్నారని రాజాగౌడ్ తెలిపారు.
దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లవెత్తుతున్న నేపథ్యంలో ఇప్పటికైనా ప్రజాస్వామ్యం మీద ఏమాత్రం గౌరవమున్న, బీజేపి కేంద్ర ప్రభుత్వం సీఈసీ జ్ఞానేశ్ కుమార్ గారిని, బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలనిజూకంటి రాజాగౌడ్ తెలిపారు,

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

డిప్యుటేషన్ల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 29:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్: నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు గారు, అన్ని మండలాల ఎంఈవోలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పట్టణ ప్రాంతాల్లో పనిచేసేందుకు పైరవీల ద్వారా డిప్యుటేషన్ పొందే విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోఉపాధ్యాయుల డిప్యుటేషన్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఉపాధ్యాయుల డిప్యుటేషన్లను ప్రోత్సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. డిప్యుటేషన్ల విషయంలో తనపై ఒత్తిళ్లు వస్తున్నప్పటికీ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిర్ణయాలు తీసుకుంటున్నానని తెలిపారు. తన మిత్రులు సైతం డిప్యుటేషన్ల కోసం కోరిన సందర్భాల్లోనూ విద్యా వ్యవస్థ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.
అదేవిధంగావర్క్అడ్జస్ట్మెంట్‌లో భాగంగాఅధికంగాఉన్నఉపాధ్యాయులను షాద్‌నగర్ నియోజకవర్గంవెలుపలికిపంపకుండా,నియోజకవర్గంలోని ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు సర్దుబాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు గారిని ఎమ్మెల్యే కోరారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేరకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు.

## శాసన మండలి ఓటర్ గా నమోదు చేసుకోండి - తహసీల్దార్



**సెప్టెంబర్ 29 సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (ప్రతినిధి:** దుర్గం మురళి పట్టభద్రుల ఎన్నికల్లో అర్హత కలిగిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని గంగారం మండల తహసీల్దార్ బి బాలకిషన్ సూచించారు వరంగల్ - ఖమ్మం -నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి 2026 నవంబర్ లోపు ఏదైనా విశ్వ విద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు అన్నారు ఓటర్లు పట్టభద్రుల నియోజకవర్గం లో సాధారణ నివాసిగా ఉన్న వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు

# రాముడిని--శివుడిని విడదీస్తారా?

- కాంగ్రెస్ ఆలోచనా విధానంపై బీజేపీ విమర్శ
- దేవతల విశ్వాసాలను రాజకీయ విభజనకు వాడటం సరికాదు: నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 29 :**హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ రాజకీయ ఆలోచనా విధానంపై మరోసారి చర్చకు దారితీశాయని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. శ్రీరాముడిని ధనికుల దేవుడిగా, శివుడిని పేదల దేవుడిగా పోల్చడం ద్వారా సమాజాన్ని దేవతల పేరుతో విభజించే రాజకీయాలకు అవకాశం కల్పిస్తున్నారని విమర్శించారు. రాముడు ఒక వర్గానికి, శివుడు మరో వర్గానికి చెందినవారు కాదు. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో దేవతలను సామాజిక వర్గాల ఆధారంగా కొలవడం మన సంస్కృతికి విరుద్ధం అని అన్నారు. ఉత్తర--దక్షిణం, ఆర్య--ద్రావిడం వంటి అంశాలను రాజకీయ ప్రయోజనాలతో,అనుసంధానించడం ద్వారా ప్రజల్లో భేదాలను పెంచే,ప్రయత్నాలుచేయకూడదని సూచించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గతంలో హిందూ ధర్మం, శ్రీరాముడిపై చేసిన కొన్ని వ్యాఖ్యలు కూడా వివాదానికి దారితీశాయని పేర్కొంటూ, హిందూ విశ్వాసాలు, భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంపై కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన వైఖరి ఉందా? ఉంటే దానిని ప్రజలకు వివరించాలని శ్రీవర్ధన్ రెడ్డి కోరారు. మరోవైపు, కాశీ విశ్వనాథ్ ధామ్, అయోధ్య, మహాకాళ్,లోక్,కేదార్‌నాథ్--బద్రీనాథ్ వంటి పుణ్యక్షేత్రాల్లో యాత్రికుల సౌకర్యాలు, మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు. తెలంగాణలో జోగులాంబ, రామప్ప, భద్రాచలం వంటి పుణ్యక్షేత్రాలకు ప్రసాద్ పథకం కింద కేంద్రం ప్రాజెక్టులు మంజూరు చేసిందన్నారు. “కాంగ్రెస్ రాజకీయాలు ప్రజలను ఏకం చేసే దిశగా ఉండాలి. దేవుడు--దేవుడి మధ్య, ప్రాంతం--ప్రాంతం మధ్య, సమాజం--సమాజం మధ్య భేదాలు చూపించడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలనే ఆలోచన ఉంటే ప్రజలు దాన్ని ప్రశ్నించాలి. భారతీయ సంస్కృతి వైవిధ్యంలో ఏకత్వానికి ప్రతీక; దాన్ని రాజకీయ విభజనలకు సాధనంగా మార్చకూడదు అని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నార

# గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

**మధిర హై కేర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత డాక్టర్ జంగా నవీన్ రెడ్డి**



**మధిర సెప్టెంబర్ 29(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని మధిర హై కేర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ అధినేత డాక్టర్ జంగా నవీన్ రెడ్డి అన్నారు.
ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, గుండె సంబంధిత వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, అధిక ఒత్తిడి, పొగతాగడం, మద్యపానం వంటి కారణాలు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం చేయడంతో పాటు, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా చెమటలు పట్టడం, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గుండె జబ్బులను నివారించడంలో ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ తమ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో ఆయన పిలుపునిచ్చారు.

# తప్పుడు ప్రచారాలు మానుకోవాలి..

- గ్యాస్ నిబంధనలు తెలుసుకోవాలి
- సోషల్ మీడియా ప్రచారాలతో వినియోగదారులను తప్పుదోవ పట్టించొద్దు
- గ్యాస్ రెగ్యులేటర్ రీప్లేస్మెంట్పై వినియోగదారులకు ఏజెన్సీ స్పష్టత
- వ్యక్తిగత కారణాలతో అసత్య ప్రచారాలు చేయొద్దు
- తప్పుడు ప్రచారాలపై చట్టపరమైన చర్యలు: శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ



**మధిర సెప్టెంబర్ 29 (సికె న్యూస్)ప్రతినిధి.** మధిర శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీపై సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు చేస్తున్న అసత్య, అవాస్తవ ప్రచారాలను మానుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులు సూచించారు. వ్యక్తిగత కారణాలతో ఏజెన్సీ ప్రతిష్టకు భంగం కలిగించేలా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలతో వినియోగదారుల్లో అనవసరమైన అపోహలు, గందరగోళం ఏర్పడుతున్నాయని తెలిపారు.
గ్యాస్ కంపెనీ నిబంధనల ప్రకారం రెగ్యులేటర్ విషయంలో గత కొంతకాలంగా అమల్లో ఉన్న మార్పిడి విధానాలను వినియోగదారులు తెలుసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులు సూచించారు. రెగ్యులేటర్‌లో షార్ట్ ఏజ్ సమస్య ఏర్పడినప్పుడు కొత్త రెగ్యులేటర్ కోసం పాత రెగ్యులేటర్‌ను రీప్లేస్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై పూర్తి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం వల్ల వినియోగదారులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. రెగ్యులేటర్ రీప్లేస్‌మెంట్‌కు సంబంధించి మ్యానువల్ బిల్లు మాత్రమే జారీ అవుతుందని, కంప్యూటర్ బిల్లు ఉండదని ఏజెన్సీ నిర్వాహకులు స్పష్టం చేశారు. రెగ్యులేటర్ డిపాజిట్ రూ.300, పైపు ధర రూ.190 కలిపి మొత్తం రూ.490గా ఉంటుందని తెలిపారు. ఏజెన్సీ సేవలు నిబంధనల ప్రకారమే కొనసాగుతున్నాయని, సోషల్ మీడియాలో వచ్చే నిర్ధారణలేని ప్రచారాలను నమ్మవద్దని వినియోగదారులను కోరారు. గ్యాస్ సరఫరా, రెగ్యులేటర్, పైపు లేదా ఇతర సేవలకు సంబంధించి సందేహాలు ఉంటే సోషల్ మీడియా ప్రచారాలను ఆధారంగా చేసుకోకుండా నేరుగా ఏజెన్సీ నిర్వాహకులను లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రతిష్టను దెబ్బతీసేలా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్న వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ నాయకునీ పడేమోసిన, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్,



**సెప్టెంబర్ 29 (సీ కే న్యూస్) చేగుంట,:** చేగుంట మండలం చీటోజీపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుట్ల పెద్ద కొండా స్వామి మృతిచెందిన విషయం తెలుసుకున చేగుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంద్రగు శ్రీకాంత్. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో చిటోజిపల్లి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రెడ్డిపల్లి సొసైటీ డైరెక్టర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం . వచ్చేనా

**యువతను ఇంకా ఎన్నాళ్లు ఎదురుచూపులు--- సాబ్లే సంతోష్ సింగ్**

**నేరడిగొండ 29 సెప్టెంబర్ :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని పూర్తి స్థాయిలో ఎప్పటి నుంచి, ఎన్ని విడతలుగా అమలు చేస్తారో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు సాబ్లే సంతోష్ సింగ్ డిమాండ్ చేశారు. పథకం కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువత తమ భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రకటనలకే పరిమితం కాకుండా నిధుల విడుదల, లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల మంజూరు, ఆర్థిక సహాయం అందించే ప్రక్రియపై స్పష్టమైన వివరాలు వెల్లడించాలని ఆయన కోరారు. యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. పథకం ప్రారంభిస్తామని ప్రకటించారు. మరి లబ్ధిదారుల చేతికి ఆర్థిక సహాయం ఎప్పుడు వస్తుంది? ప్రతి జిల్లాలో ఎంపిక ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుంది? గ్రామీణ ప్రాంతాల యువతకు ప్రయోజనం ఎప్పుడు అందుతుంది? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



ఇటీవల ప్రభుత్వం నవంబర్ 19, 2026 నుంచి తొలి దశలో రూ.1 లక్ష వరకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే తొలి దశలో ఎంతమంది లబ్ధిదారులను ఎంపిక చేస్తారు, జిల్లాల వారీగా ఎంతమందికి ప్రయోజనం అందుతుంది, మిగిలిన దరఖాస్తుదారులకు ఎప్పుడు అవకాశం కల్పిస్తారు అనే అంశాలపై ప్రభుత్వం పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. యువతకు కావాల్సింది హామీలు కాదు.. చేతిలో ఆర్థిక సహాయం, జీవితంలో ఉపాధి. స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న యువతకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సబ్సిడీ, యూనిట్ మంజూరు వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలి. పథకం అమలులో ఎలాంటి జాప్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకంపై జిల్లా వారీగా స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని, దరఖాస్తుదారుల ఎంపిక ఎప్పుడు పూర్తవుతుందో, నిధులు ఎప్పుడు విడుదల చేస్తారో ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువత భవిష్యత్తుతో ఆటలు వద్దు. ప్రకటనలకు పరిమితం కాకుండా రాజీవ్ యువ వికాసాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసి, అర్హులైన యువతకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలి అని సాబ్లే సంతోష్ సింగ్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

## సబ్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందిన షాంపూరి శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు



**మధిర సెప్టెంబర్ 29 (సికె న్యూస్)ప్రతినిధి.** మధిర రూరల్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న షాంపూరి శ్రీనివాసరావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా షాంపూరి శ్రీనివాసరావు కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసి, దుశ్శాలువాతో సత్కరించిన సీనియర్ న్యాయవాది, నాగవరప్పాడు మాజీ సర్పంచ్, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు. ఈ కార్యక్రమం లో రూరల్ యస్ ఐ విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టి యు మధిర మండల శాఖ అధ్యక్షులుగా చిలుకూరి సత్యనారాయణ రెడ్డి

ప్రధాన కార్యదర్శిగా పోలే సుధాకర్ తిరిగి ఏకగ్రీవం గా ఎన్నిక




**మధిర సెప్టెంబర్ 29(సికె న్యూస్)ప్రతినిధి.** పి ఆర్ టి యు మధిర మండల శాఖ సర్వసభ్య సమావేశంఆదివారం సాయంత్రం స్థానిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఘనం గా జరిగింది.
ఈ సమావేశం లో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు కట్టా శేఖర్ రావు, ఆర్ రంగారావు సమక్షం లో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి విజయ్ అమృతకుమార్, టి రత్న కుమార్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా
రాబోవు రెండు సంవత్సరాలకు మధిర మండలశాఖ ను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా చిలుకూరి సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి గా పోలే సుధాకర్
గౌరవాధ్యక్షులుగా కె శాంతబాబు అసోసియేట్ అధ్యక్షులుగా ఎండి జమీర్, ఎం నాగేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లెల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా తెల్ల మేకల శ్రీనివాసరావు, చేదే సతీష్,మర్రి కృష్ణయ్య డి శ్యామలరావు వి వి ఎన్ రాజు
మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా పి డి పి జ్యోతి
మహిళా ఉపాధ్యక్షులుగా టి అనసూయ, మహిళా కార్యదర్శిగా జి లలిత కుమారి కార్యదర్సులుగా టి అజయ్ కుమార్ జి కేశవులు, కె నరసింహాచార్యులు కె కోటేశ్వరరావు ఏకగ్రీవం గా ఎంపికయ్యారు.

# ఎల్లికట్ట దర్గా ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

- మత సామరస్యానికి ప్రతీక ఎల్లికట్ట దర్గా ఉరుసు
- ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 29:**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లికట్ట గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ హజ్రత్ సయ్యద్ అబ్బాస్ షా ఖాద్రి దర్గా ఉరుసు ఉత్సవాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా దర్గాను దర్శించుకున్న ఆయనకు దర్గా కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలకగా,సాంప్రదాయ పద్ధతిలో చాదర్ సమర్పించి ప్రత్యేక దువా చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ..ఎల్లికట్ట దర్గా ఉరుసు ఉత్సవాలు హిందూ-ముస్లింల మత సామరస్యానికి, గంగా-జమునా తెహజీబ్ సంస్కృతికి సజీవ సాక్ష్యమని కొనియాడారు.కులమతాలకు అతీతంగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకోవడం సంతోషకరమని పేర్కొంటూ, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాయి ప్రసాద్ యాదవ్,గోపాల్ నాయక్,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు,నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి,ముత్యాల రాజు,దినేష్ రెడ్డి, శ్రీపతి,మేడిపల్లి యాదయ్య,మంగలి శ్రీశైలం నక్క నరేందర్,గున్న వెంకటేష్,నక్క మహేష్,నక్క సురేష్ బద్దుల సురేష్,గున్న లోకేష్,జంగిలి శుభాష్,అజ్జు,అబ్బాస్ మరియు మైనారిటీ నేతలు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫరూక్ నగర్ ఐ ఫోకస్ ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐడీ కార్డుల పంపిణీ

- ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ఎస్ఐ శ్రీకాంత్ నాయక్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్, స్టేట్ సోషల్ మీడియా ఇంచార్జ్ పేరేపల్లి శేఖర్ గౌడ్



**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 29:**షాద్‌నగర్ ఫరూక్‌నగర్ మండల ఐ ఫోకస్ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. షాద్‌నగర్‌లోని సాయి కృష్ణ బాంకెట్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎస్ఐ శ్రీకాంత్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై అసోసియేషన్ సభ్యులకు ఐడీ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగంలో పనిచేస్తున్న వారు ఐకమత్యంతో ఉంటూ వృత్తి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమాజంలో జరిగే ముఖ్యమైన కార్యక్రమాలు, శుభకార్యాలు, సామాజిక అంశాలను ఫోటోలు, వీడియోల రూపంలో భద్రపరచడంలో ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈవెంట్లకు వెళ్లే సమయంలో ఫోటోగ్రాఫర్లు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్ మాట్లాడుతూ.. సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీతో వృత్తిపరమైన గుర్తింపు మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఫోటో, వీడియో రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారంతో పాటు సభ్యుల సంక్షేమం, రంగ అభివృద్ధికి అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

స్టేట్ సోషల్ మీడియా ఇంచార్జ్ పేరేపల్లి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆధ్వర్యంలో త్వరలో ఫోటో ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగంలోని నూతన సాంకేతికతను సభ్యులకు పరిచయం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఫోకస్ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంజాల రాజు, ప్రధాన కార్యదర్శి జుట్టు అనిల్ కుమార్, కోశాధికారి బాలకృష్ణ యాదవ్, కుటుంబ భరోసా ఇంచార్జ్ గంగాధర్, జగన్, సిరాజ్, మాజీ అధ్యక్షులు రవితేజ, జిల్లా కార్యవర్గ సభ్యులు మంచనపల్లి శేఖర్ గౌడ్, ఎంజాల శీను, మండల కార్యవర్గ సభ్యులు భాస్కర్ గౌడ్, చెన్నయ్య గౌడ్, రాము గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ మైపాల్, విజయ్, రమేష్, యాదిలాల్, పూర్ణ, బాల్ రాజ్, నరేందర్, లింగం, సురేష్, మహేందర్, శీను, శ్రీకాంత్, రామకృష్ణ, చందు, శేఖర్, రఘు తదితరులతో పాటు అధిక సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా పీఏసీఎస్‌లు పనిచేయాలి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 29.**భువనగిరి నియోజకవర్గ,రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా నూతన పాలకవర్గాలు పనిచేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచించారు. భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలోని ఎస్వీఎస్ ఏసీ ఫంక్షన్ హాల్ లో, పిఎసిఎస్ చైర్మన్ ఫకీర్ కొండల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య అర్ధ వార్షిక నివేదిక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు రైతులకు మెరుగైన సేవలు అందించి సొసైటీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గతంలో సహకార సంఘాలపై రైతుల్లో భిన్నమైన అభిప్రాయం ఉండేదని, ప్రస్తుతం సొసైటీల సేవల్లో మార్పు వచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రికార్డులను డిజిటలైజ్ చేయడంతో పాటు రైతుల అవసరాలకు అనుగుణంగా రుణాలు అందించాలని తెలిపారు. ధర్మారెడ్డి కాల్వ, బునియాదిగాని కాల్వ, బస్వాపురం కాల్వ, బొల్లేపల్లి కాల్వ,లను అభివృద్ధి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. భువనగిరి నియోజకవర్గంలోని కాలువల అభివృద్ధి కోసం రూ 500 కోట్ల నిధులు మంజూరు చేయించి ముమ్మరంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు భవిష్యత్‌లో శాశ్వత సాగునీటి పరిష్కారం కల్పిస్తామని తెలిపారు. సంవత్సరంలోపు అన్ని మండలాల్లో అభివృద్ధి పనులను పూర్తి చేసే దిశగా ముందుకు సాగుతున్నామని అన్నారు. గత పాలనపై విమర్శలు చేస్తూ, భువనగిరి అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. ఇకపై మండల ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో అభివృద్ధి బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.రైతుల సంక్షేమం. ప్రజల అభివృద్ధి. భువనగిరి నియోజకవర్గ ప్రగతి లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. పిఎసిఎస్ నూతన పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవే చిస్తి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, చందుపట్ల పిఎసిఎస్ చైర్మన్ సతీష్ పవన్, బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, వలిగొండ పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, ఆత్మ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డమీది వీరస్వామి డైరెక్టర్లు గుండాల సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యకర్తలు రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు

# పాలమూరు రైతు నీళ్లడిగితే కడుపుమంట ఎందుకు?




**పాలమూరు ప్రాజెక్టులను అడ్డుకునే కుట్రలను తిప్పికొడతాం.. తెలంగాణ రైతాంగం హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం**

**పెండింగ్ ప్రాజెక్టుల సాధన షాద్‌నగర్ కన్వీనర్ టీజీ శ్రీనివాస్**

**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 29**: పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) వద్ద అభ్యంతరాలు వ్యక్తం చేయడంపై ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ షాద్‌నగర్ కన్వీనర్ టీజీ శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందించే ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పాలమూరు--రంగారెడ్డి, కల్వకుర్తి, అచ్చంపేట, మక్తల్--నారాయణపేట--కొడంగల్ తదితర ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు వచ్చిన నివేదికలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

"చంద్రబాబూ.. పాలమూరు రైతు నీళ్లు అడుగుతుంటే నీకు ఎందుకింత కడుపుమంట? తెలంగాణ ప్రాజెక్టుల మీదే ఎందుకు నీ కన్ను?" అని టీజీ శ్రీనివాస్ ప్రశ్నించారు. తెలంగాణ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టించడం సరికాదన్నారు.

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే ఏ చర్యనైనా తమ జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. నీటి హక్కులు, ప్రాజెక్టుల అనుమతులు, నీటి వినియోగం వంటి అంశాలను న్యాయబద్ధమైన విధానంలో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణపై ద్వేషం కాదు.. నీటి హక్కులపై న్యాయం కావాలి

తెలంగాణ ప్రాంతం నుంచి ఎన్నికై తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న నాయకులు కూడా పాలమూరు రైతుల ప్రయోజనాలపై తమ వైఖరిని స్పష్టం చేయాలని టీజీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పార్టీ ప్రయోజనాల కంటే తెలంగాణ రైతాంగం నీటి హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పాలమూరు రైతుల సాగునీటి హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం దక్షిణ తెలంగాణ రైతాంగానికి కీలకమైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు.

"పాలమూరు రైతు ప్రయోజనాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం. ప్రాజెక్టులను అడ్డుకునే ప్రతి ప్రయత్నాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. తెలంగాణ నీటి హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని టీజీ శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# వైద్యానికి ఎల్లలు లేవు.. మానవత్వానికి హద్దులు లేవు"

- ఎల్లలు దాటిన మానవత్వం.. వైద్యానికి ప్రాంతం లేదు
- ఆపదలో ఆపద్బాంధవుడు.. గాయపడిన యువకుడికి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ చేయూత
- రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడిని స్వయంగా కారులో ఆస్పత్రికి తరలించిన డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం:** విధి నిర్వహణ ముగించుకుని తిరిగి వెళ్తున్న ఖమ్మం డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చూసి మానవత్వంతో స్పందించిన ఘటన ఖమ్మం నగరంలో చోటుచేసుకుంది. కలెక్టరేట్ సమీపంలో జరిగిన ప్రమాదంలో మధ్యప్రదేశ్‌కు చెందిన అభిషేక్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.వాటర్ క్యాన్లతో వెళ్తున్న ఆటో ట్రాలీ ప్రమాదానికి గురికావడంతో అభిషేక్ రోడ్డుపై తీవ్ర గాయాలతో పడిపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు అక్కడ గుమిగూడారు. అదే సమయంలో కలెక్టరేట్‌లో విధులు ముగించుకుని తిరిగి వెళ్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అక్కడి పరిస్థితిని గమనించారు.వెంటనే తన వాహనాన్ని ఆపి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అప్పటికే అటువైపు నుంచి 108 అంబులెన్స్ వెళ్లినప్పటికీ ప్రమాద బాధితుడిని తరలించకపోవడంతో, పరిస్థితిని గమనించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా గాయపడిన అభిషేక్‌ను తన కారులో ఎక్కించుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రికి చేరుకున్న అనంతరం బాధితుడి పరిస్థితిని స్వయంగా పరిశీలించగా ఈ ప్రమాదంలో అభిషేక్ కుడి తొడ భాగం విరిగినట్లుగా గుర్తించి అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుని, బాధితుడి పరిస్థితిని పర్యవేక్షించారు.ఒక జిల్లా స్థాయి వైద్యాధికారిగా తన విధులకే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న ఓ అపరిచితుడిని సొంత మనిషిలా భావించి తక్షణమే స్పందించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తీరు పలువురి ప్రశంసలు అందుకుంది.పరిచయం లేదు.. ప్రాంతం తెలియదు.. అయినా ఆపదలో ఉన్న ప్రాణాన్ని కాపాడాలనే మానవత్వంతో ముందడుగు వేశారు. వైద్యుడిగా తన బాధ్యతను ఆస్పత్రి గోడలకే పరిమితం చేయకుండా, రోడ్డుపైనే ఆచరణలో చూపించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలిచింది."వైద్యానికి ఎల్లలు లేవు.. మానవత్వానికి హద్దులు లేవు" అన్న మాటకు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ స్పందన ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది.



# రంగారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షుడిగా కే. నరసింహారెడ్డి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఉపాధ్యక్షుడు**



**సి కే న్యూస్ షాద్‌నగర్: సెప్టెంబర్ 29:**ఫరూఖ్‌నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన కే. నరసింహారెడ్డి (చిలకమర్రి నరసింహారెడ్డి) రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షల మేరకు ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

నూతన బాధ్యతలు స్వీకరించిన కే. నరసింహారెడ్డి షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి, తనకు అప్పగించిన కొత్త బాధ్యతల గురించి వివరించారు.

ఈ సందర్భంగా కే. నరసింహారెడ్డి మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకత్వం నిర్దేశించే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో, పార్టీ రాష్ట్ర నాయకత్వం మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీని అన్ని స్థాయిల్లో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పాముల అడివయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతారం కృష్ణ, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ (ఐఆర్ఐ), అమెరికా మధ్య ఇటీవల మళ్లీ మొదలైన అస్తవ్యస్తమైన చర్చలను 'ఇదివరకే చూసిన సినిమా' అని కొట్టిపారేయాలనిపించవచ్చు. జూన్ 17న కుదిరిన ఒప్పంద పత్రం కొన్ని వారాల్లోనే విచ్ఛిన్నమై, ఇరుపక్షాలూ మళ్లీ కయ్యానికి కాలుదువ్వాయి. కానీ, ఈసారి తేడా ఏమిటంటే, సమయం తమవైపు లేదని ఇరుపక్షాలూ గ్రహించాయి. ఏడు నెలలుగా సాగుతున్న యుద్ధం.. తమ తమ దేశీయ పరిస్థితుల రీత్యా రెండు దేశాలకూ ఖరీదైనదిగా మారింది. సెప్టెంబర్ 26న ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రతిపాదించిన ఏడు రోజుల కాల్పుల విరమణ, హార్మూజ్ జలసంధి దశలవారీ పునఃప్రారంభ ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించారు. ఇరాన్ చొరవ.. ఆర్థిక నిస్సహాయతను బయటపెట్టినా, ట్రంప్ యుద్ధాన్ని "ఇష్టపూర్వక యుద్ధం"గా భావించే సందేహవాదులకు తమ సహేతుకతను చాటుకునే అవకాశంగానూ ఇది మారింది. నవంబర్ 3న జరగనున్న మధ్యంతర కాంగ్రెస్ ఎన్నికలు ట్రంప్‌ను బలహీనపర్చగల అవకాశముంది. ఇరాన్ సైతం తమ దూకుడు వైఖరిని సమర్థించుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. దీర్ఘకాలంలో చూస్తే, తన అతిశయోక్తి వాగ్దానాలకు తగ్గట్టుగా వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ట్రంప్‌కు ఉండగా, తమ యువతను నిమగ్నం చేసుకుని, పెరుగుతున్న అవిశ్వాసం నుంచి ప్రాంతీయ ఎదురుదెబ్బలను నివారించాల్సిన అవసరం ఇరానీ మతాధిపతులకు ఉంది. కాబట్టి, తుది విజయం గురించి బీరాలు పలుకుతూనే, ఇరుపక్షాలూ తమ గరిష్ఠవాద మొండితనం నుంచి వైదొలిగి, తాత్కాలిక శాంతిని కోరుకోవాల్సిన పరిస్థితి ఇప్పుడు!

గణాంకాల ప్రకారం, ఇరాన్‌తో పోలిస్తే అమెరికాది పరిమాణాత్మక ఆధిక్యత. మూడింతల జనాభా, 85 రెట్లు అధిక జీడీపీ, 20 రెట్లు ఎక్కువ సైనిక బడ్జెట్ దానికి ఉన్నాయి. ఆయుధాల నాణ్యత, ఆధునికతలోనూ ఇరాన్ వెనుకబడి ఉన్నప్పటికీ, దాని అసమాన వ్యూహం ఆ అంతరాన్ని కొంతమేర తగ్గించింది. అమెరికా ఇప్పటికే గరిష్ఠ ఆంక్షలు విధించిన ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' అనే మరో ఆయుధాన్ని ప్రయోగించింది. అయినప్పటికీ, ఐఆర్ఐ "లొంగిపోలేదు", అమెరికాయే ద్రవ్యోల్బణం, మందుగుండు కొరత, ఏకాకిత్వాన్ని ఎదుర్కొంటోంది. యుద్ధ అసమానత పక్కనపెడితే, ఇరు దేశాల యుద్ధ చరిత్రలూ ఇక్కడ ప్రాధాన్యత సంతరించుకుంటాయి. దాదాపు 250 ఏళ్ల క్రితం స్వాతంత్ర్య యుద్ధం తర్వాత, బలహీనపక్షంగా అమెరికా పోరాడిన చివరి యుద్ధం ఇదే కావచ్చు, ఇప్పుడు అహంకారం దాన్ని వెంటాడుతోంది. దీనికి విరుద్ధంగా, గ్రీకులు, బైజాంటైన్‌లు, అరబ్బులు, ఒట్టోమన్‌లకు ఇరానీలు తరచూ బలహీన పక్షంగానే నిలిచారు. ఇటీవలి కాలంలో చమురు కోసం బ్రిటిష్, అమెరికన్ల తారుమారు, 1980లో నవజాత ఐఆర్ఐపై ఇరాక్ దండయాత్ర.. ఇవి ఇప్పటికీ ఇరానీ రాజకీయ చర్చను రూపొందిస్తున్నాయి. సున్నీ ముస్లింలలో తమ షియా వర్గం మైనారిటీగా ఉండటం, బాధ, అమరత్వంలో సద్గుణాలు ఉన్నాయన్న వారి భావనను బలపరుస్తుంది. అదే శత్రువులను ధైర్యంగా ఎదుర్కోవడానికి ఐఆర్ఐని దృఢంగా మార్చింది.

## కాలంతో పోరాటం!

ఇరాన్‌లో రాజకీయ వ్యవస్థ కఠినతరమైంది. అసమ్మతిని అణచివేస్తూ, అమెరికా, ఇజ్రాయెల్‌లను సైతానులుగా చిత్రీకరిస్తూ బాహ్యీకరిస్తున్నారు. అమెరికన్లను, విదేశాల్లోని మిత్రదేశాలను తన తీవ్రమైన ఇరాన్ వ్యతిరేక వాగ్దాటి వెనుక సమీకరించడంలో ట్రంప్ పెద్దగా విజయం సాధించలేదు. ఇరానీ రాజకీయ-సైనిక స్థితిస్థాపకతను విస్మరిస్తూ తలపెట్టిన ఈ యుద్ధం ఒక వ్యూహాత్మక తప్పిదంగా మారింది. రెండు కీలక సముద్ర మార్గాల మూసివేత, పెరుగుతున్న ఇంధన ధరలు, మధ్యస్థాయి కానీ దృఢమైన ఇరాన్‌తో అమెరికాను శాశ్వత ఘర్షణలోకి నెట్టే ప్రమాదం ఏర్పడింది. ఇరానీలపై ఆర్థిక బాధను రుద్దే ట్రంప్ వ్యూహం కూడా, వారిని జాతీయ జెండా చుట్టూ మరింత ఏకం చేయడం ద్వారా విఫలం కావచ్చు. అప్పుడప్పుడూ ట్యాంకర్లపై దాడులు, యెమన్-సౌదీ ఘర్షణ ఉన్నప్పటికీ, ఏడు నెలల తర్వాత ఇరు పక్షాలూ ప్రస్తుతం తమ గాయాలను నయం చేసుకుంటున్నాయి.

ఇరాన్-అమెరికా చిక్కుముడిపై కొన్ని విద్యావంతమైన అంచనాలు వేయడానికి ముందు రెండు పెద్ద అనిశ్చితులు ఎదురవుతున్నాయి. మొదటిది, ఇరానీ ప్రతిపాదన జూన్ 17నాటి ఒప్పందం ఆధారంగా ఉన్నప్పటికీ, దాని ఖచ్చితమైన అంశాలు ఇంకా

## సంపాదకీయం

అస్పష్టమే. రెండోది, జూన్ 17 తర్వాత జరిగిన పరస్పర దాడులు, అమెరికా దిగ్బంధనం, తీవ్రమైన వాగ్దాటి -ఇవన్నీ పరస్పర అవిశ్వాసాన్ని లోతుగా చేశాయి, శాంతి ఒప్పందానికి సర్దుబాటు ప్రమాణాన్ని పెంచాయి. అయితే, స్తబ్దత కొనసాగితే శత్రు కాంగ్రెస్ ట్రంప్‌ను అడ్డుకోవడం, స్థాపన-వ్యతిరేక ప్రదర్శనలు మతాధిపతుల పునాదిని కదిలించడం అనే ఉమ్మడి వినాశనానికి దారితీస్తుందన్న అవగాహన ఈ ప్రతికూలతలను సమతుల్యం చేస్తోంది. సానుకూల దృశ్యంలో, ఇరుపక్షాలూ కొంత ఊపిరి పీల్చుకుని, మరింత పరస్పర సానుభూతిని పెంపొందించుకోవచ్చు. న్యూయార్క్‌లో ఇరానీ నేతలు తమ బసను పొడిగించడం, హార్మూజ్ జలసంధి నియంత్రణపై టెహ్రాన్ వశ్యత చూపడం, ఖతార్ మధ్యవర్తిత్వాన్ని వినియోగించుకోవడం వంటివి కొంత సానుకూల సంకేతాలు. ఈ ఒప్పందం ప్రభావవంతంగా ఉండాలంటే, కనీసం నవంబర్ 3 ఎన్నికల తేదీ వరకూ అది నిలబడాలి. ఈ తాత్కాలిక ఒప్పందం రక్తస్రావాన్ని కొంతకాలం ఆపగలిగినా, ఎన్నికల తర్వాత దాని దీర్ఘకాలిక కొనసాగింపుకు ఎలాంటి హామీ ఉంది? అణు, క్షిపణి కార్యక్రమాలు, ప్రాక్సీ నటులువంటి వివాదాస్పద అంశాలు శాశ్వత సాధారణీకరణ దిశగా పురోగతిని అడ్డుకోవచ్చు. నవంబర్ మధ్యలోగా ఒక నిర్ణాయక పరిస్థితి ఏర్పడే అవకాశముంది. గత రెండేళ్లుగా ఇజ్రాయెల్, ఇరాన్‌లు రెండు ప్రత్యక్ష యుద్ధాల్లో తలపడ్డాయి. ఇరాన్ తమకు ఉనికికే ముప్పు అన్నది ఇజ్రాయెల్ ప్రజాభిప్రాయం. వారి రెండు-సహస్రాబ్దాల నాగరిక వైరానికి కొత్త పదును తెస్తూ, ఈ ప్రాంతీయ పోటీ ఏ శాంతి ఒప్పందం కంటే ఎక్కువ కాలం కొనసాగవచ్చు. అరేబియా ద్వీపకల్పంలోని ఇతర దేశాలు, ఇరాక్, జోర్డాన్ కూడా ఈ కాల్పుల మధ్య చిక్కుకుని గణనీయమైన నష్టాన్ని చవిచూశాయి. వారి హైడ్రోకార్బన్ ఎగుమతులు, ఆర్థిక కార్యకలాపాలు కుంటుపడ్డాయి. అమెరికాపై వారి దీర్ఘకాల భద్రతా ఆధారపడటాన్ని పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ యుద్ధంలో.. "కాలం" అనేది చమురుకంటే మరింత జారుడుగా, అస్పష్టంగా మారిన అంశంగా నిలిచింది!

## పనికొచ్చే పలుకు



## ఎవ్వరినీ.. ఎగతాళి చేయొద్దు!

కాలేజీలో ఒక సాధారణ కుర్రాడు ఉండేవాడు. బోసిగా ఉండే బ్యాగ్, పాత సైకిల్, ఎప్పుడూ లేట్‌గా వచ్చే బస్సు కోసం ఎదురుచూపులు. క్లాస్‌మేట్స్ కొందరు అతన్ని చూసి నవ్వుకునేవారు. "వీడేం లైఫ్‌లో సెటిలవుతాడు" అని కామెంట్లు వేసేవారు. పదేళ్ల తర్వాత అదే కుర్రాడు ఒక స్టార్టప్ ఫౌండర్‌గా, కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీకి సీఈఓగా మారితే? ఇది సినిమా కథ కాదు, చాలామంది జీవితాల్లో నిజంగా జరిగే పరిణామం. ఇలాంటి కథలు మనకు ఎప్పటికప్పుడు గుర్తుచేసేది ఒక్కటే -జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు, అది ఒక చక్రంలా తిరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు మనం జీవిస్తున్న ఈ సోషల్ మీడియా యుగంలో, ఎగతాళి చేయడం ఒక 'ట్రెండ్'లా మారిపోయింది. ఎవరైనా తడబడితే స్క్రీన్‌షాట్ తీసి పోస్ట్ చేయడం, ఎవరి బట్టలు, ఎవరి యాక్సెంట్, ఎవరి ఆర్థిక పరిస్థితి చూసి కామెంట్ చేయడం -ఇదంతా ఒక్క క్లిక్‌తో జరిగిపోతోంది. కానీ ఇక్కడ మనం మర్చిపోతున్న విషయం ఏమిటంటే, స్క్రీన్ అవతల ఉన్నది కూడా మనలాంటి మనిషే, అతనికీ ఒక కథ ఉంటుంది, ఒక పోరాటం ఉంటుంది. మీరు ఎప్పుడూ ఎదుర్కోని ఇబ్బందికర పరిస్థితిని ఎవరో ఇప్పుడు ఎదుర్కొంటుంటే, వారిని చూసి నవ్వడం కంటే, వారి స్థానంలో మిమ్మల్ని మీరు ఊహించుకోవడం మంచిది. ఎందుకంటే, జీవితం ఎప్పుడు ఎవరిని ఎక్కడ ఉంచుతుందో ఎవరికీ తెలియదు.

ఎందుకిలా జరుగుతుంది?

మనం ఇతరులను ఎగతాళి చేసినప్పుడు, నిజానికి మనం చేస్తున్నది ఒక తాత్కాలిక స్నాప్‌షాట్‌ను చూసి తీర్పు ఇవ్వడమే. ఆ వ్యక్తి జీవితంలో ఏ దశలో ఉన్నాడో, ఏం ఎదుర్కొంటున్నాడో మనకు పూర్తిగా తెలియదు. ఒక వ్యక్తి ఈరోజు ఇంటర్వ్యూలో తడబడితే, రేపు అదే వ్యక్తి ఆ కంపెనీకి బాస్ కావొచ్చు. ఈరోజు ఆటోడ్రైవర్‌గా కనిపించేవాడు, రేపు సొంత క్యాబ్ కంపెనీ పెట్టొచ్చు. ఈరోజు మనం చిన్నచూపు చూసినవారే, రేపు మనం సాయం అడగాల్సిన స్థానంలో ఉండొచ్చు. దీన్నే "కర్మ" అని కొందరు అంటారు, "టైమ్ చేంజెస్" అని మరికొందరు అంటారు, కానీ అర్థం ఒక్కటే. జీవితం ఒక ఫెర్రిస్ వీల్ లాంటిది. పైకి వెళ్లేవాళ్లు కిందికి రావచ్చు, కింద ఉన్నవాళ్లు పైకి వెళ్లొచ్చు. ఈ చక్రం తిరుగుతూనే ఉంటుంది.

వినయమే నిజమైన స్టైల్

ఈ తరంలో "కాన్ఫిడెన్స్" అనే మాటను చాలామంది "అహంకారం" అనుకుని పొరబడుతున్నారు. నిజమైన కాన్ఫిడెన్స్ ఉన్నవాడు ఎవర్నీ తక్కువ చేసి మాట్లాడడు. తనకంటే తక్కువ స్థితిలో ఉన్నవారిని గౌరవంగా చూడటం, వారిని ఎగతాళి చేయకుండా ఉండటం -ఇదే అసలైన మెచ్యూరిటీ. ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోయర్స్ సంఖ్య, బ్రాండెడ్ బట్టలు, ఖరీదైన ఫోన్లు -ఇవేమీ ఒక వ్యక్తి విలువను నిర్ణయించవు. నిజమైన విలువ ఉన్నదెక్కడంటే, కష్టాల్లో ఉన్నవారిని చూసినప్పుడు మీరు ఎలా స్పందిస్తారన్నదానిలోనే. ఎవరైనా తడబడితే వారిని లేపి నిలబెట్టడం, అవమానించకుండా ఉండటం -ఇదే నిజమైన లీడర్‌షిప్ క్వాలిటీ, ఇదే భవిష్యత్తులో మీకు మంచి స్నేహితులను, మంచి బంధాలను తీసుకొస్తుంది.

లైఫ్‌స్టయిల్‌ను ఎలా మారుస్తుంది?

ఈ ఆలోచనా విధానాన్ని అలవర్చుకుంటే, మీ రోజువారీ ప్రవర్తనలోనే మార్పు వస్తుంది. ఇతరులతో మాట్లాడేటప్పుడు, వారి పరిస్థితులను అర్థం చేసుకుని మాట్లాడటం మొదలుపెడతారు. మీ చుట్టూ ఉన్నవారితో పోటీ పడటం కంటే, వారిని ప్రోత్సహించడం అలవాటవుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. వినయంతో మెలగండి, ఇతరుల కష్టాలను గౌరవించండి. ఎందుకంటే జీవితం రాత్రికి రాత్రే మారిపోతుంది -ఎవరివైపు నుంచైనా!

# పవర్ నుంచి పవర్‌ఫుల్ ఎకానమీకి..



ఒకప్పుడు విద్యుత్ రంగం అంటే థర్మల్ పవర్ ప్లాంట్లు, హైడల్ ప్రాజెక్టులు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, సబ్‌స్టేషన్లు మాత్రమే. విద్యుదుత్పత్తి ఎంత, డిమాండ్ ఎంత, లోటు ఎంత, అదనపు విద్యుత్‌ను ఎక్కడినుంచి కొనాలి -ఇవే ప్రధాన ప్రశ్నలుగా ఉండేవి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్వచనాన్నే మారుస్తున్నట్టు కనిపిస్తోంది. సూర్యుడినుంచి విద్యుత్, గాలిలోని శక్తిని విద్యుత్‌గా మార్చడం, రెండింటినీ కలిపిన హైబ్రిడ్ ప్రాజెక్టులు, అవసరమైనప్పుడు విద్యుత్‌ను విడుదల చేసే పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, భవిష్యత్ పరిశ్రమలకు ఇంధనంగా మారనున్న గ్రీన్ హైడ్రోజన్.. ఈ మొత్తం వ్యవస్థను ఒకే ఎనర్జీ ఎకానమీగా మలిచే కొత్త దిశలోకి అడుగు పెడుతోంది. తాజాగా రాష్ట్ర కేబినెట్ రూ.5,176.56 కోట్ల విలువైన ఇంధన రంగ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వీటిలో శ్రీ సత్యసాయి జిల్లాలో 675 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుతోపాటు వైఎస్సార్ కడప, కర్నూలు జిల్లాల్లో సోలార్-విండ్ హైబ్రిడ్ ప్రాజెక్టులున్నాయి. అయితే ఈ నిర్ణయాన్ని కేవలం మరికొన్ని సోలార్ ప్రాజెక్టులకు అనుమతిచ్చిన చర్యగా చూడటంకంటే, రాష్ట్ర ఎనర్జీ మ్యాప్‌లో చోటుచేసుకుంటున్న విస్తృత మార్పులో బలమైన అడుగుగా చూడాలి. ఏపీకి పునరుత్పాదక విద్యుత్ రంగం కొత్తేమీ కాదు. రాయలసీమ ప్రాంతాలు సౌర, పవన విద్యుత్‌కు అనుకూలంగా ఉన్నాయి. కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, సత్యసాయి జిల్లాలు ఇప్పటికే రెన్యూవబుల్ ఎనర్జీ పెట్టుబడులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరోవైపు తీర ప్రాంత జిల్లాలు భవిష్యత్తులో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, పోర్టు ఆధారిత క్లీన్ ఎనర్జీ పరిశ్రమలకు అవకాశాలు కల్పించగలిగేవిగా రూపుదిద్దుకుంటున్నాయి. 2024లో తీసుకొచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా సోలార్, విండ్, హైబ్రిడ్, చిన్న జలవిద్యుత్, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయల్స్, ఈవీ చార్జింగ్‌వంటి రంగాలను ఒకే క్లీన్ ఎనర్జీ ఫ్రేమ్‌వర్క్‌లోకి ప్రభుత్వం తీసుకొచ్చింది. దీర్ఘకాలికంగా సుమారు 160 గిగావాట్ల అదనపు రెన్యూవబుల్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసే లక్ష్యాన్ని కూడా ఈ పాలసీ నిర్దేశించింది.

రెన్యూవబుల్ ఎనర్జీ పెరగడం ఒక విషయమైతే, రోజులో ప్రతి గంటా నాణ్యమైన విద్యుత్ అందుబాటులో ఉండటం మరో విషయం. సూర్యుడు ఉన్నప్పుడు సోలార్ విద్యుత్ ఎక్కువగా వస్తుంది, గాలి వేగం ఉన్నప్పుడు విండ్ పవర్ ఉత్పత్తి పెరుగుతుంది. కానీ విద్యుత్ అవసరం మాత్రం నిరంతరం ఉంటుంది. ఈ అంతరాన్ని పూడ్చుకపోతే పెద్ద పరిశ్రమలు, డేటా సెంటర్లు పూర్తిగా రెన్యూవబుల్ ఎనర్జీపై ఆధారపడటం కష్టం. ఇక్కడే ఎనర్జీ స్టోరేజ్ ప్రాధాన్యం పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 24/7 నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం రూపొందించిన రోడ్‌మ్యాప్‌లో 1,600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్‌తోపాటు 2,000 మెగావాట్లకు పైగా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టులను విస్తరించడంపై దృష్టి పెట్టింది. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను సులభంగా చెప్పాలంటే, భారీస్థాయి 'వాటర్ బ్యాటరీ'గా చూడొచ్చు. విద్యుత్ ఎక్కువగా ఉన్నప్పుడు నీటిని దిగువ జలాశయం నుంచి ఎగువకు పంపి, అవసరమైనప్పుడు కిందకు వదిలి టర్బైన్ల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న సుమారు 33 గిగావాట్ల పీఎస్పీ సామర్థ్యాన్ని వినియోగించుకోవడం ఏపీ పంప్డ్ స్టోరేజ్ పాలసీ లక్ష్యం. కర్నూలు ప్రాంతంలో పిన్నాపురం వద్ద 'గ్రీన్‌కో' అభివృద్ధి చేస్తున్న ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టులో 4,000 మెగావాట్ల సోలార్, 1,000 మెగావాట్ల విండ్, 1,680 మెగావాట్ల పంప్డ్ హైడ్రో పవర్ ఉన్నాయి. రోజుకు ఒక సైకిల్‌లో 10,080 మెగావాట్ అవర్ స్టోరేజ్ సామర్థ్యంతో, గ్రీన్ స్టీల్, గ్రీన్ అల్యూమినియం, గ్రీన్ హైడ్రోజన్ వంటి పరిశ్రమలకు క్లీన్ పవర్ అందించడమే దీని లక్ష్యం. జూలైలో టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ కర్నూలు-అనంతపురం ప్రాంతంలో 800 మెగావాట్ల సోలార్-విండ్ హైబ్రిడ్ ప్రాజెక్టుకు గ్రౌండ్‌బ్రేకింగ్ చేసింది. అయితే ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను గ్రిడ్‌కు తరలించే ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ లేకపోతే పెట్టుబడుల ప్రయోజనం పూర్తిగా అందదు. కాబట్టి జెనరేషన్, స్టోరేజ్, ట్రాన్స్‌మిషన్ అనే మూడు లేయర్లూ కలిసి పనిచేయాల్సి ఉంటుంది.

విశాఖపట్నానికి వస్తున్న డేటా సెంటర్ పెట్టుబడులు ఎనర్జీ రంగానికి కొత్త డిమాండ్‌ను సృష్టించే అవకాశం ఉంది. డేటా సెంటర్లు 24 గంటలూ విద్యుత్ అవసరమయ్యే మౌలిక సదుపాయాలు. ఏపీలో డేటా సెంటర్లు వినియోగించే విద్యుత్‌లో కనీసం 70 శాతం పునరుత్పాదక వనరులనుంచే రావాలనే నిబంధనను రాష్ట్రం అమలు చేయాలని నిర్ణయించినట్టు ఐటీ మంత్రి లోకేష్ వెల్లడించారు. ఇదే నేపథ్యంలో గుజరాత్‌లో టోరెంట్ గ్రూప్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ జరిపిన సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. సోలార్, విండ్, హైబ్రిడ్‌తోపాటు పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో ఏపీలో పెట్టుబడులను పరిశీలించాలని ఆహ్వానించగా, 2030 నాటికి 10 గిగావాట్ల రెన్యూవబుల్ సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్న టోరెంట్ గ్రూప్, ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చింది. కొత్త ఎనర్జీ మ్యాప్‌లో ప్రతి ప్రాంతానికీ ఒక ప్రత్యేక పాత్ర ఏర్పడే అవకాశం ఉంది. కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిల్లాలు సోలార్-విండ్-స్టోరేజ్ ప్రాజెక్టులకు కేంద్రంగా, ప్రకాశం జిల్లా రెన్యూవబుల్ పరికరాల తయారీకి, విశాఖపట్నం డేటా సెంటర్లు, డిజిటల్ మౌలిక సదుపాయాలకు, కాకినాడ, కృష్ణపట్నం, రామాయపట్నం వంటి తీర ప్రాంతాలు గ్రీన్ అమోనియా, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రాలుగా ఎదిగే అవకాశం కనిపిస్తోంది. దీర్ఘకాలికంగా రాష్ట్రానికి ఎక్కువ విలువ రావాలంటే సోలార్ మాడ్యూల్స్, ఇన్వర్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, బ్యాటరీ ప్యాక్స్, ఎలక్ట్రోలైజర్ల వంటి పరికరాల తయారీ కూడా పెరగాలని ఐసీఈపీ నిర్దేశిస్తోంది. దీంతో ఎనర్జీ రంగంలో ఉద్యోగాల స్వభావం కూడా మారనుంది. సైట్ ఇంజినీరింగ్, డ్రోన్ ఆధారిత పర్యవేక్షణ, గ్రిడ్ మేనేజ్‌మెంట్, బ్యాటరీ మేనేజ్‌మెంట్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఆపరేషన్స్ వంటి కొత్త ఉద్యోగ విభాగాలు ఏర్పడే అవకాశముంది.

క్లీన్ ఎనర్జీ చర్చ పరిశ్రమల దగ్గరే ఆగిపోకుండా, వ్యవసాయ ఫీడర్ల సోలరైజేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకూ, రూఫ్‌టాప్ సోలార్ ద్వారా వికేంద్రీకృత విద్యుత్ వ్యవస్థకూ విస్తరిస్తోంది. కేంద్ర గణాంకాల ప్రకారం 2026 ఆగస్టు నాటికి దేశంలో మొత్తం రెన్యూవబుల్ ఎనర్జీ సామర్థ్యం 295.55 గిగావాట్లకు చేరగా, రాష్ట్రాల మధ్య పెట్టుబడుల పోటీ కూడా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, విద్యుత్‌ను ఉత్పత్తి చేసి బయటకు అమ్మడం కంటే, అదే విద్యుత్‌తో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా తయారు చేసి ఎగుమతి చేయడం ద్వారా విలువ గొలుసును విస్తరించాలన్నది కూటమి ప్రభుత్వ ప్రణాళిక. రేపటి పారిశ్రామిక పోటీకి అసలు కొలమానం ఎవరి దగ్గర ఎక్కువ విద్యుత్ ఉంది అన్నది కాదు, ఎవరు చౌకగా, నమ్మకంగా, నిరంతరంగా శుభ్రమైన విద్యుత్‌ను అందించి, దానితో ఎక్కువ విలువను సృష్టించగలరు అన్నదే! సోలార్ నుంచి స్టోరేజ్ వరకు, స్టోరేజ్ నుంచి గ్రీన్ హైడ్రోజన్ వరకు, అక్కడి నుంచి పరిశ్రమలు, డేటా సెంటర్లు, ఎగుమతుల వరకు సాగుతున్న ఈ ప్రయాణమే, ఏపీ కొత్త ఎనర్జీ మ్యాప్‌లో రూపుదిద్దుకుంటున్న అధునాతన దృశ్యం!! ■



మిమ్మల్ని పట్టించుకోని వారి కోసం శక్తిని, సమయాన్ని వృథా చేయకండి. ఆ బంధం నుంచి బయటపడేందుకు దాన్ని వాడండి. ఎందుకంటే ఎవరి ముందైనా ప్రేమ కోసం ప్రాధేయపడటం అంటే మనశ్శాంతిని కోల్పోయి, ఫలితం లేని ప్రయత్నంలో మనల్ని మనమే బాధించుకోవడం. అందుకే ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ దూరంగా జరగడం ఓటమి కాదు.. మనపై మనకున్న గౌరవానికి నిదర్శనం. మన విలువను గుర్తించని చోట ఉండిపోవడం కంటే.. మనసుకు ప్రశాంతతనిచ్చే దారిని ఎంచుకోవడమే మంచిది. కొన్ని బంధాలను వదులుకోవడం బాధ కలిగించినా.. అదే కొత్త ప్రశాంతతకు తలుపులు తెరుస్తుంది.

-మహాదేవ

వింతల్లో వింతలు

## ఎక్స్‌రేలో ఫేక్ ఐడీల గుట్టురట్టు!



గేమింగ్ కన్సోల్ తీసుకెళ్తున్నానని అనుకున్నాడేమో, కానీ న్యూయార్క్‌లోని లాగార్డియా విమానాశ్రయంలో అతని బ్యాగ్ ఎక్స్‌రేలో అలారం మోగింది! కారణం ఎక్స్‌బాక్స్ గేమింగ్ సిస్టమే అయినా, దాని పక్కనే ఒక ప్లాస్టిక్ బ్యాగ్‌లో అనేక నకిలీ డ్రైవింగ్ లైసెన్సులు దొరికాయి. విచిత్రం ఏమిటంటే, ఆ లైసెన్సుల్లో పుట్టిన తేదీలు, కేటగిరీలు వేర్వేరుగా ఉన్నా, అన్నింటిలో ఫోటో మాత్రం ఒక్కటే! టీఎస్ఏ అధికారి క్రిస్టఫర్ రామోస్ నిశితంగా గమనించి ఈ మోసాన్ని పట్టుకోగా, పోర్ట్ అథారిటీ పోలీసులు అతన్ని విమానం ఎక్కడానికి క్షణాల ముందు అరెస్ట్ చేశారు. ఒకే మొహంతో బహుళ గుర్తింపులు సృష్టించాలని చూశాడుగానీ, చివరికి ఎక్స్‌రే అతని ఆట కట్టించింది!

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
బుధవారం | తెలంగాణ
30 సెప్టెంబర్ 2026
cknews@gmail.com

Follow: @cknews

# మోక్షజ్ఞ ఎంట్రీ.. బాలయ్య కూడా ఉంటారా?



నందమూరి అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మోక్షజ్ఞ తేజ సినీ ఎంట్రీపై ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్న చిత్రానికి 'బింబిసార' ఫేమ్ మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించనున్నట్టు టాక్. ప్రస్తుతం 'సింబా' టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు సమాచారం. మోక్షజ్ఞను గ్రాండ్‌గా లాంచ్ చేసేందుకు బాలకృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారట. వశిష్ట చెప్పిన కథపై సంతృప్తి వ్యక్తం చేసిన బాలయ్య.. ముఖ్యంగా సెకండాఫ్‌లో భావోద్వేగాలను మరింత బలంగా చూపించేందుకు కొన్ని మార్పులు సూచించినట్టు తెలుస్తోంది.

దీంతో దర్శకుడు స్క్రిప్ట్‌లో అవసరమైన మార్పులు చేసినట్టు టాక్. ఇక సినిమాలో బాలకృష్ణ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. సెకండాఫ్‌లో కథను మలుపు తిప్పే సమయంలో ఆయన ఎంట్రీ ఉంటుందని, మోక్షజ్ఞకు తండ్రిగా కనిపించే అవకాశం ఉందని టాక్. అదే నిజమైతే బాలకృష్ణ-మోక్షజ్ఞలను తొలిసారి ఒకే ఫ్రేమ్‌లో చూసే అవకాశం అభిమానులకు దక్కనుంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు మోక్షజ్ఞను సోషియో ఫాంటసీ కథతో పరిచయం చేయనున్నట్టు ప్రచారం జరుగుతోంది. టైమ్ ట్రావెల్, పునర్జన్మ అంశాలు కథలో ఉండనున్నట్టు తెలుస్తోంది. హీరోయిన్‌గా శ్రీలీల పేరును పరిశీలిస్తున్నట్టు సమాచారం. బాలకృష్ణతో 'భగవంత్ కేసరి'లో నటించిన శ్రీలీల.. ఇప్పుడు మోక్షజ్ఞ సరసన కనిపిస్తే ఈ కాంబినేషన్‌పై ఆసక్తి మరింత పెరగడం ఖాయం. అయితే టైటిల్, కాస్ట్, కథపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.

# 'ది ప్యారడైజ్' కలెక్షన్స్.. నాని టీమ్ కొత్త ప్లాన్!





నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చింది. సినిమా విడుదల తర్వాత మిశ్రమ స్పందన నేపథ్యంలో చిత్రబృందం ప్రకటించిన కలెక్షన్స్‌పై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ముఖ్యంగా నాలుగు రోజుల్లో రూ.155 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్టు మేకర్స్ ప్రకటించడంతో.. ఇంత భారీ వసూళ్లు ఎలా సాధ్యమంటూ కొందరు నెటిజన్లు ప్రశ్నించారు. మరికొందరు కలెక్షన్స్ పోస్టర్‌ను 'ఫేక్' అంటూ కామెంట్స్ చేశారు.

ఈ నేపథ్యంలో నాని టీమ్ భిన్నమైన విధానంలో స్పందించింది. నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పాల్గొన్న ప్రత్యేక ఇంటర్వ్యూకు నైజాం డిస్ట్రిబ్యూటర్ మైత్రి శశిధర్‌ను తీసుకొచ్చారు. సాధారణంగా సినిమా ప్రమోషన్లలో హీరో, దర్శకుడు, నిర్మాతలు మాత్రమే కనిపిస్తుంటారు. కానీ ఈసారి డిస్ట్రిబ్యూటర్‌ను కెమెరా ముందుకు తీసుకొచ్చి.. సినిమా వసూళ్లకు సంబంధించిన లెక్కలను వివరించడం ఆసక్తికరంగా మారింది. సినిమా ప్రీమియర్స్ నుంచి ఎన్ని షోలు పడ్డాయి, ఎంతమంది ప్రేక్షకులు థియేటర్లకు వచ్చారు, నైజాం ప్రాంతంలో ఏఏ ఏరియాల నుంచి ఎంత వసూళ్లు నమోదయ్యాయి వంటి వివరాలను శశిధర్ వెల్లడించారు. మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ల వసూళ్లను విడివిడిగా వివరించడంతో పాటు.. అందుకు సంబంధించిన డేటా షీట్లను కూడా చూపించారు. సాధారణంగా కలెక్షన్స్ విషయంలో చిత్రబృందం ప్రకటించిన గణాంకాలపై మాత్రమే చర్చ జరుగుతుంటుంది. కానీ 'ది ప్యారడైజ్' విషయంలో మాత్రం డిస్ట్రిబ్యూటర్ స్వయంగా లెక్కలు వివరించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కలెక్షన్స్‌పై వస్తున్న సందేహాలకు డేటాతో సమాధానం చెప్పేందుకే నాని టీమ్ ఈ ప్రాసెస్‌ను ఎంచుకుందనే అభిప్రాయాలు సోషల్ మీడియాలో వ్యక్తమవుతున్నాయి.

# 'మ్యాడ్' అంటే అప్పుడే అర్థమైంది..



'డ్రాగన్' సినిమాతో యువతకు చేరువైన అస్సామీ భామ కయాదు లోహర్. తాజాగా 'ది ప్యారడైజ్' చిత్రంలో సుబ్బలక్ష్మిగా ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన పాత్రతోపాటు దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పనితీరుపై ఆసక్తికర విషయాలను పంచుకుంది. సినిమా కథ చెప్పే సమయంలోనే శ్రీకాంత్ ఓదెల తన వర్కింగ్ స్టైల్ గురించి ముందే హెచ్చరించారని కయాదు చెప్పింది. "నా వర్కింగ్ స్టైల్ కాస్త విభిన్నంగా ఉంటుంది. సినిమా విషయంలో నేను కొంచెం 'మ్యాడ్'గా ఉంటాను.

నా స్టైల్‌కు సిద్ధంగా ఉంటేనే ముందుకు రండి" అని దర్శకుడు అప్పుడే చెప్పారని గుర్తుచేసుకుంది. అయితే షూటింగ్ మొదలైన తర్వాతే ఆయన చెప్పిన 'మ్యాడ్' అనే మాటకు అసలు అర్థం తనకు తెలిసిందని కయాదు తెలిపింది. అవుట్‌పుట్ విషయంలో శ్రీకాంత్ ఓదెల ఎక్కడా రాజీపడరని, ప్రతి సన్నివేశం అనుకున్న స్థాయిలో రావాలనే ఉద్దేశంతో తీవ్రంగా శ్రమిస్తారని చెప్పింది. "షూటింగ్‌లో దర్శకుడి పనితీరు చూసిన తర్వాత ఆయన ఎందుకు అలా చెప్పారో అర్థమైంది. ప్రతి విషయంలోనూ ఆయనకు చాలా క్లారిటీ ఉంటుంది. అవుట్‌పుట్ కోసం ఎంత కష్టపడటానికైనా వెనుకాడరు" అని కయాదు పేర్కొంది. 'ది ప్యారడైజ్'లో తాను చేసిన సుబ్బలక్ష్మి పాత్రపట్ల ఎంతో సంతోషంగా ఉన్నానని, ఇలాంటి సినిమాలో భాగం కావడం ప్రత్యేకమైన అనుభూతి అని ఆమె చెప్పుకొచ్చింది.

## ఫోస్టార్!




# 'మయూఖ' ట్రైలర్..



ముక్కలుగా వేలాడదీసిన శవం! పాయల్ చెంగప్ప ప్రధాన పాత్రలో నటించిన ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ 'మయూఖ' విడుదలకు సిద్ధమవుతోంది. ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై శశిధర్ నల్ల నిర్మించిన చిత్రానికి శ్రీ తేజ్ ఎస్.కె. దర్శకత్వం వహించారు. అక్టోబర్ 9న తెలుగు, కన్నడ భాషల్లో విడుదల కానున్న మూవీ ట్రైలర్‌ను తాజాగా రిలీజ్ చేశారు. ట్రైలర్ చూస్తే క్రైమ్, మిస్టరీ, సస్పెన్స్ అంశాలతో సినిమా ఆసక్తికరంగా సాగనున్నట్టు తెలుస్తోంది. ట్రైలర్ ప్రారంభంలోనే షాకింగ్ క్రైమ్ సీన్ చూపించారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 45లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని ముక్కలుగా చేసి వేలాడదీశారన్న సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుంటారు. చెత్త కవర్లలో మనిషి శరీర భాగాలు బయటపడటంతో కేసు మరింత సీరియస్‌గా మారుతుంది. ఆ తర్వాత పాయల్ పాత్ర కథలోకి వస్తుంది. తన ఇంటి తలుపులను ఎవరో పదేపదే కొడుతున్నారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేస్తుంది. అయితే పోలీసులు విచారించగా.. తలుపు కొట్టిన వ్యక్తి ఇంట్లోకి వచ్చిన ఆనవాళ్లు లేవని చెబుతారు. దీనికి పాయల్ మాత్రం తాను ఓ అమ్మాయి మనిషి శరీరాన్ని ముక్కలుగా కోయడం చూశానని చెప్పడంతో అసలు మిస్టరీ మొదలవుతుంది. పాయల్ చూసిన ఆ అమ్మాయి ఎవరు? ఆమె నిజంగానే హత్యలు చేస్తుందా? నగరంలో వరుసగా బయటపడుతున్న శవాల వెనుక ఉన్నది ఎవరు? ఈ కేసుకు పాయల్ పాత్రకు సంబంధం ఏమిటి? అనే ప్రశ్నలను ట్రైలర్ ఆసక్తికరంగా లేవనెత్తింది. మరోవైపు ఊరిలో కోళ్లు మాయమవుతుండటం కూడా సినిమాలోని మరో మిస్టరీగా కనిపిస్తోంది. మహిళా ప్రధాన కథాంశంతో తెరకెక్కిన సినిమాలో పాయల్‌తో పాటు బిగ్ బాస్ ఫేమ్ అమన్ మసూద్, దేవ్ డి, మురళీధర్ గౌడ్, లావణ్య రాణి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. పాయల్ చెప్పినట్లుగా గూస్‌బంప్స్ తెప్పించే సన్నివేశాలతో 'మయూఖ' ఎలాంటి థ్రిల్ ఇస్తుందో అక్టోబర్ 9న తెలియనుంది.

# రామాయణ.. రైజ్ ఆఫ్ ఏ లెజెండ్!

ఈ ఏడాది ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రామాయణ' ఒకటి. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఓ కొత్త అప్‌డేట్‌ను పంచుకున్నారు. మూవీ ఫస్ట్ పార్ట్ టైటిల్‌ని అధికారికంగా ప్రకటించారు. రణ్‌బీర్ కపూర్ పుట్టినరోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేస్తూ.. మొదటి భాగానికి 'రామాయణ: రైజ్ ఆఫ్ ఏ లెజెండ్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. 'మానవాళి చరిత్రలో అత్యుత్తమ కథకు ప్రాణం పోస్తున్నాం" అనే క్యాప్షన్‌తో పోస్టర్‌ని విడుదల చేశారు.




ఇప్పటివరకు ఈ ప్రాజెక్టును 'రామాయణ: పార్ట్-1' అని పిలుస్తుండగా.. తాజాగా అధికారికంగా ఉపశీర్షికను ప్రకటించడం విశేషం. ఈ చిత్రాన్ని అత్యుత్తమ 3డి, ఐమ్యాక్స్ ఫార్మాట్లలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. హాలీవుడ్ బ్లాక్‌బస్టర్స్ 'ది ఒడిస్సీ', 'డ్యూన్'వంటి అద్భుతమైన సినిమాలకు పనిచేసిన వీఎఫ్ఎక్స్ బృందమే రామాయణకు పనిచేస్తుండటం గమనార్హం. ఈ చిత్రం హిందీ, ఆంగ్ల భాషల్లో ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీస్థాయిలో రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. 'పార్ట్-1' ఈ దీపావళికి విడుదల కానుంది. ఇక ఈ ఇతిహాసాన్ని నితీశ్ తివారీ తెరకెక్కిస్తుండగా, నమిత్ మల్హోత్రా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తుండగా.. రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు.

# 'జైలర్ 2'.. ఆ పాటపైనే ఇప్పుడు హైప్!



సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న అవైటెడ్ సీక్వెల్ 'జైలర్ 2'. మొదటి భాగం సృష్టించిన ఇంపాక్ట్‌తో సినిమాపై భారీ అంచనా లున్నాయి. ఈ క్రమంలో మేకర్స్ వరుస అప్డేట్స్‌తో సినిమాపై హైప్ పెంచుతున్నారు. ఇప్పటికే విడుదలైన రెండుపాటలు యూట్యూబ్‌లో మంచి స్పందన అందుకున్నాయి. అయితే అనిరుధ్ మ్యూజిక్‌కు సాధారణంగా వచ్చే స్థాయిలో ఈ పాటలకు యునానిమస్ పాజిటివ్ రెస్పాన్స్ మాత్రం రాలేదు. దీంతో ఇప్పుడు విడుదల కానున్న 'జైలర్' టైటిల్ ట్రాక్‌పై ఆసక్తి పెరిగింది. ఎందుకంటే మొదటి భాగంలో ఇదే టైటిల్ ట్రాక్ భారీగా క్లిక్ అయింది. అదే ఎనర్జీని సీక్వెల్‌లోనూ కొనసాగిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు 'జైలర్ 2'ను అనౌన్స్ చేసిన సమయంలో విడుదల చేసిన ప్రోమోలో అనిరుధ్ అందించిన రీమిక్స్‌కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. దీంతో ఇప్పుడు రానున్న టైటిల్ ట్రాక్‌పై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే వచ్చిన రెండు పాటలతో పోలిస్తే ఈ ట్రాక్ మరింత బలంగా ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమవుతు న్నాయి. రజినీకాంత్-నెల్సన్ కాంబినేషన్‌కు తోడు అనిరుధ్ మ్యూజిక్ కూడా 'జైలర్' సక్సెస్‌లో కీలక పాత్ర పోషించిన నేపథ్యం లో.. 'జైలర్ 2'లో మ్యూజిక్‌పై సహజంగానే ఫోకస్ ఎక్కువగా ఉంది. మరి టైటిల్ ట్రాక్ విడుదలైన తర్వాత అభిమానుల అంచనాలను ఏ స్థాయిలో అందుకుంటుందో చూడాలి.